APTEL/2023/88044

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 244 | ఎడిటర్ : ఎం. రమేష్ | ఆదివారం, ఆగస్టు 4, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

## సహకార వ్యవస్థలో ఈ-కేవైసీ అమలు

**పారదర్శకంగా సేవల అమలుకు కృషి**

**కౌలురైతు చట్టం రద్దు చేసి.. త్వరలో కొత్త చట్టం**

**సహకార సంఘాల్లో సభ్యులుగా కౌలు రైతులకు చోటు**

**ఆప్కాబ్ రాష్ట్రస్థాయి సమావేశంలో మంత్రి అచ్చన్నాయుడు**



2

## అక్రమార్కులను వదిలే ప్రసక్తి లేదు

**పాలనను గాడిలో పెడుతున్నాం**

**మీడియాతో సీఎం చంద్రబాబు**

**అమరావతి,ఆగస్టు3(పీపుల్స్ మోటివేషన్):**

అక్రమాలకు పాల్పడిన అధికారులను వదిలేది లేదని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. పాలనను గాడిలో పెడుతున్నామని, అక్రమాలను వెలికి తీస్తున్నామని అన్నారు. అక్రమార్కులు ఎవరైనా వదిలి పెటట్బోమని అన్నారు. మంగళగరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వినతులు అన్నింటిని పరిష్కరించడమే తమ లక్ష్యమన్నారు. రెవెన్యూ సంబంధిత సమస్యలపైనే అధికంగా ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఈ సమస్యలకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వైకాపా కారణంగా ప్రతి మండలంలోనూ ఓ భూకుంభకోణం వెలుగు చూస్తోందని తెలిపారు. రికార్డులను కూడా తారుమారు చేశారని చంద్రబాబు ఆరోపించారు. రీసర్వే అస్తవ్యస్తంగా జరగడం వల్లే ప్రజలకు ఇబ్బందులు వస్తున్నాయి. ప్రతి జిల్లాలో రెవెన్యూ సంబంధిత ఫిర్యాదుల స్వీకరణకు ప్రాధాన్యం ఇస్తాం. రెవెన్యూ శాఖను గత ప్రభుత్వంలో నిర్వీర్యం చేశారు. మదనపల్లె ఘటనే రెవెన్యూ శాఖ నిర్వీర్యానికి ఉదాహరణ. వ్యవస్థలను 100 రోజుల్లో గాడిన పెడతాం. రెవెన్యూ శాఖను ప్రక్షాళన చేస్తాం. భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. సమస్యలను విభాగాల వారీగా విభజించి పరిష్కరిస్తాం. వినతులు ఇచ్చేందుకు అమరావతి రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తాం. నియోజకవర్గాలు, జిల్లాల్లో ఫిర్యాదులు తీసుకునేలా ఏర్పాట్లు చేస్తాం. నా పర్యటనల వల్ల ఎవరూ ఇబ్బందిపడకుండా మార్పులు తెస్తాం. శాఖల వారీగా





సమీక్షలు సత్ఫలితాలు ఇస్తున్నాయని చంద్రబాబు తెలిపారు.

## సమిష్టి కృషితోనే ఏపీ అభివృద్ధి

**పార్టీలకు అతీతంగా పనిచేయాల్సిందే**

**గుంటూరు జడ్పీ సమావేశంలో మంత్రి నాదెండ్ల**

**గుంటూరు,ఆగస్టు3(పీపుల్స్ మోటివేషన్):**

ఏపీ అభివృద్ధి కావాలంటే సమష్టిగా పని చేయాలని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి కోసం అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. లా అండ్ ఆర్డర్ విషయంలో ఏ పార్టీ అయినా చర్యలు ఒకేలా ఉంటాయని చెప్పారు. శనివారం నాడు గుంటూరు జిల్లా పరిషత్ సమావేశంలో క్షేత్ర స్థాయిలో జరగాల్సిన అభివృద్ధి పనుల గురించి మంత్రి నాదెండ్ల మనోహర్ చర్చించారు. ఈ సమావేశంలో అధికారులకు మంత్రి నాందెడ్ల మనోహర్ పలు కీలక సూచనలు, సలహాలు ఇచ్చారు. పేదలకు అందించే బియ్యం పంపిణీలో వైసీపీ ప్రభుత్వంలో చాలా అక్రమాలు జరిగాయని ఆరోపించారు. రేషన్ బియ్యం దారి మళ్లించడంలో బడా బాబులు పాత్ర ఉందని విమర్శించారు. పేదలకు అందించాల్సిన రేషన్‌లో అవినీతి చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఉచిత ఇసుక విధానంలో తమ నాయకుడు పవన్ కళ్యాణ్ చాలా కఠినంగా ఉన్నారని అన్నారు. ద్వితీయ శ్రేణి నాయకులు ఎవరూ కూడా ఉచిత ఇసుక విధానంలో జోక్యం చేసుకోవద్దని సూచించారు. రేషన్ వ్యవస్థ ద్వారా పేదలకు తక్కువ ధరకు కందిపప్పు అందిస్తామని హామీ ఇచ్చారు. వచ్చే నెల నుంచి బియ్యంతో పాటు నిత్యావసర వస్తువులు అందిస్తామని నాదెండ్ల మనోహర్ హామీ ఇచ్చారు.



## త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు పథకం

**రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి**





**చిత్తూరు,ఆగస్టు3(పీపుల్స్ మోటివేషన్):**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీల అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఉద్ఘాటించారు. మహిళలకు త్వరలోనే ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. చిత్తూరులో మూడు ఆర్టీసీ డిపోలకు చెందిన 17కొత్త బస్సులను మంత్రి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్, పుంగనూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చల్లా రామచంద్రారెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. 'ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తీసుకువస్తాం. దీని కోసం పొరుగు రాష్ట్రాలు అమలు చేస్తున్న ఉచిత బస్సు విధానాన్ని అధ్యయనం చేస్తున్నాం. పూర్తి సమాచారం సేకరించిన అనంతరం కార్యక్రమ అమలుకు శ్రీకారం చుడతాం. ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం ఆర్టీసీని గాలికి వదిలేసింది. ప్రజా రవాణా వ్యవస్థను నిర్లక్ష్యం చేసింది. ఆర్టీసీ సంస్థను గాడిలో పెట్టడంతోపాటు ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాల అందించడం కోసమే కొత్త బస్సులు తెస్తున్నాం. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అవినీతి అక్రమాలు, భూముల దందాపై చట్టం తన పని తాను చేసుకుపోతుంది. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా చట్టం నుంచి తప్పించుకోలేరు. పుంగనూరు నియోజకవర్గంలో పెద్దిరెడ్డి అవినీతి అక్రమాలను బయటకు తీసే క్షేత్రస్థాయి పర్యటనకు ఈనెల 5న శ్రీకారం చుడుతున్నామని వెల్లడించారు.

## బ్రహ్మోత్సవాలకు చురుకుగా ఏర్పాట్లు

**అధికారులతో సమీక్షించిన అదనపు ఈవో వెంకయ్య చౌదరి**

**తిరుమల,ఆగస్టు3(పీపుల్స్ మోటివేషన్):**

తిరుమలలో మరో రెండు నెలల్లో ప్రారంభం కానున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు టీటీడీ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంధి సన్నద్ధం కావాలని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి ఆదేశించారు. శనివారం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో ఇంజినీరింగ్ పనులు, వాహనాల ఫిట్‌నెస్, లడ్డూ స్టాక్, అన్నప్రసాదం, దర్శనం, వసతి, టీటీడీ విజిలెన్స్, భద్రతా విభాగం భద్రతా ఏర్పాట్లపై తొలి సమీక్ష సమావేశం నిర్వహించారు. వార్షిక బ్రహ్మోత్సవంలో భాగంగా అక్టోబర్ 4న ధ్వజారోహణం, 8న గరుడసేవ , 9న స్వర్ణరథం, 11న రథోత్సవం, 12న చక్రస్నానం ఏర్పాట్లపై చర్చించారు. బ్రహ్మోత్సవాల రోజుల్లో ఉదయం 8 గంటలకు, సాయంత్రం 7 గంటలకు వాహన సేవాలు ఉంటాయని వివరించారు. గరుడ సేవ కోసం యాత్రికుల పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని, అక్టోబర్ 7న రాత్రి 11 గంటల నుంచి అక్టోబర్ 8 అర్ధరాత్రి వరకు కొండపైకి ద్విచక్ర వాహనాల రాకపోకలను నిషేధిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులు, ఎన్‌ఆర్‌ఐలు, శిశువులు ఉన్న తల్లిదండ్రులకు ప్రత్యేక దర్శనాలు, అన్ని ఆర్జిత సేవలు, రద్దు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# ఇండస్ట్రియల్ జోన్లలో సమస్యలు పరిష్కరించాలి

**అధికారులకు మంత్రి టిజి భరత్ ఆదేశాలు**



**అమరావతి,ఆగస్ట్3(పీపుల్స్ మోటివేషన్) :**

రాష్ట్రంలోని అన్ని ఇండస్ట్రియల్ జోన్లలో ఉన్న సమస్యలను పరిష్కరించేం దుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అధికారులను ఆదేశించారు. శనివారం మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో పరిశ్రమల శాఖ సెక్రటరీ యువరాజు, కమిషనర్ శ్రీధర్‌తో పాటు అన్ని శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం ఆయన నిర్వహించారు. రాష్ట్రంలోని ఇండస్ట్రియల్ జోన్ల గురించి మంత్రి భరత్ ఆరా తీశారు. భూముల విలువ, నీరు, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాలు, ల్యాండ్ అలాట్మెంట్ల గురించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఇండస్ట్రియల్ జోన్ లలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ముందుకు వెళ్లాలని ఆయన చెప్పారు. అన్ని జిల్లాల్లో ఉన్న పాత ఇండస్ట్రియల్ పార్కులను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఇండస్ట్రియల్ పార్క్ స్థలాలు నగరాల్లో కలిసిపోయింటే వాటి ద్వారా రెవెన్యూ జనరేట్ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదే సమయంలో., ఆక్రమణకు గురవ్వకుండా ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తుండాలన్నారు. సీఎం చంద్రబాబు నాయుడుకు ఉన్న బ్రాండ్ ఇమేజ్‌తో పారిశ్రామికవేత్తలకు పాజిటివ్ సంకేతం ఇప్పటికే వెళ్లిందన్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఎంతో మంది పెట్టుబడిదారులు చర్చలు జరుపుతున్నారని.. ఇండస్ట్రియల్ జోన్లలో అన్ని సమస్యలు పరిష్కరించి వారికి అనుకూల వాతావరణం కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన అధికారులకు తెలియజేశారు. ల్యాండ్ రేట్లు, ఇతర మౌలిక సదుపాయాల సమస్యలన్నీ ఒక కొలిక్కి తీసుకురావాలన్నారు. శ్రీసిటీ తరహాలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్న లక్ష్యంతో అధికారులు పనిచేయాలని మంత్రి టి.జి భరత్ సూచించారు. త్వరలోనే విజయవాడ, విశాఖతోపాటు ఇతర ఇండస్ట్రియల్ జోన్లను సందర్శిస్తానని చెప్పారు. ఇండస్ట్రియల్ జోన్ల అభివృద్ధిలో కింది స్థాయిలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో జెడ్.ఎంలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మహిళలకు 20వేల కోట్ల వడ్డీలేని రుణాలు

**బడ్జెట్‌లో కేటాయింపులు చేసినం**
**ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడి**

**ఖమ్మం,ఆగస్ట్3(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణలోని మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రూ.20 వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ముదిగొండ మండలం కమలాపురంలో మల్లు భట్టి విక్రమార్క పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో భట్టి మాట్లాడుతూ... మధిర నియోజకవర్గంలో కొద్ది రోజుల్లోనే ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులకు శంకుస్థాపన చేయబోతున్నామని తెలిపారు. అంగన్ వాడీలో 3వ తరగతి వరకు ఏర్పాటు చేసి నాల్గోతరగతికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలుకు పంపించే ఏర్పాటుకు నాంది పలికామని అన్నారు. అలాంటి పాఠశాలలు రాష్ట్రంలో ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఇందిరమ్మ డైరీ చిరకాల వాంఛ ఇదని వివరించారు. నియోజకవర్గంలోని మహిళలను పాడి పరిశ్రమలో వాటాదారులుగా చేసి వారిని పారిశ్రామిక వేత్తలుగా చేయడానికి 2014కు ముందే ఇందిరమ్మ డైరీని ప్రవేశ పెట్టామని వెల్లడించారు. నియోజకవర్గంలోని డ్వాక్రా మహిళలకు గేదెలు ఇచ్చి వారిని పరిశ్రమలో వాటా దారులుగా చేస్తామని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా ఆర్థికమంత్రిగా బడ్జెట్ ప్రవేశ పెట్టామని తెలిపారు. నియోజకవర్గంలో మిగిలిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలు త్వరలోనే ప్రారంభిస్తామని మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు.

# కూచిపూడి నర్తకి యామినీ కృష్ణమూర్తి కన్నుమూత

**న్యూఢిల్లీ,ఆగస్ట్3(పీపుల్స్ మోటివేషన్):**



ప్రముఖ భరతనాట్య, కూచిపూడి నర్తకిగా ఖ్యాతిగాంచిన యామినీ కృష్ణమూర్తి (84) కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యలతో గత కొంతకాలంగా బాధపడుతున్న ఆమె.. ఢిల్లీలోని అపోలో ఆసుపత్రిలో చికిత్సపొందుతూ శనివారం తుదిశ్వాస విడిచారు. ఆంధ్రప్రదేశ్‌లోని మదనపల్లెలో 1940లో జన్మించారు. యామినీకి 1968లో పద్మశ్రీ, 2001లో పద్మభూషణ్, 2016లో పద్మ విభూషణ్ పురస్కారాలతో కేంద్ర ప్రభుత్వం సత్కరించింది. గతంలో తితిదే ఆస్థాన నర్తకిగా కూడా ఆమె సేవలందించారు. ఢిల్లీలో 'యామినీ స్కూల్ ఆఫ్ డ్యాన్స్' స్థాపించి ఎంతో మంది యువతకు భరత నాట్యం, కూచిపూడి నృత్యంలో శిక్షణ ఇచ్చారు. ఏ ప్యాషన్ ఫర్ డ్యాన్స్ పేరుతో పుస్తకం రచించారు.

# గత బీఆర్ఎస్‌ను తిట్టడానికే సరి

**ఏం చేస్తారో చెప్పలేక పోయిన సిఎం రేవంత్**
**కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డి విమర్శలు**

**హైదరాబాద్,ఆగస్ట్3(పీపుల్స్ మోటివేషన్):**

బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తిట్టడం తప్ప ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏం చేస్తారో చెప్పటం లేదని కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డి విమర్శించారు. రేవంత్ రెడ్డి నేర్చుకోవాల్సిన అంశాలు చాలా ఉన్నాయని అన్నారు. బ్లాక్ టికెట్‌లు అమ్మే వారు కూడా మంచిగా మాట్లాడుతారని.. శాసనసభలో ఎమ్మెల్యేలు అసభ్యంగా మాట్లాడటం బాధాకరమని అన్నారు. తమ ప్రభుత్వంపై చాలా అప్పులున్నాయని ముఖ్యమంత్రి, మంత్రులు అన్నారని.. అలాంటప్పుడు లక్షన్నర కోట్లతో మూసీని ఎలా ప్రక్షాళన చేస్తారని ప్రశ్నించారు. మంత్రుల పేషీలో 20మందిని ఎందుకు నియమించుకుంటున్నారని నిలదీశారు. అసెంబ్లీలో సీఎం, మంత్రులు ఎవరికి తోచినట్లు వారు మాట్లాడుతుంటే ప్రధాన అంశాలపై స్పష్టత ఎలా వస్తుందని అడిగారు. రిటైర్మెంట్ అయిన వారిని ప్రధాన బాధ్యతల్లో నియమించుకుంటే వారికి వృత్తి పట్ల ఏం భయం ఉంటుందని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై సభలో ఏం చర్చించారో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ విధ్వంసం, పునర్నిర్మాణం అంటూనే కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని విమర్శించారు. జీహెచ్ఎంసీ పరిధిలో వచ్చే పైసలు హైదరాబాద్‌లోనే ఖర్చు చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఎన్ఆర్ఈజీఎస్ కేంద్ర నిధులతోనే సీసీ రోడ్లు నిర్మిస్తున్నారని గుర్తుచేశారు. కేంద్ర ప్రాజెక్టులు కళ్ల ముందు కనిపిస్తుంటే నిధులు ఇవ్వలేదని ఎలా అంటారని ప్రశ్నించారు. ఆయా పార్టీల ఎమ్మెల్యేలను సభలో ముఖ్యనేతలే దారిలో పెట్టాలని అన్నారు. నిరుద్యోగం, పేపర్ లీకేజీ, రోడ్ల ధ్వంసం, అమరుల చావుకు వీటన్నింటికి కేసీఆర్ ప్రభుత్వమే కారణమని చెప్పారు. మాజీ మంత్రి కేటీఆర్ ప్రజా సమస్యలపై పోరాడాలని.. ఆయన భాషను మార్చుకోవాలని హితవు పలికారు. అమరుల శవాలపై పేలాలు ఏరుకోవడం మానుకోవాలని సూచించారు. అమరవీరుల పేరుతో కాలయాపన చేయడం తప్ప తెలంగాణకు బీఆర్ఎస్ నేతలు ఏం చేశారని నిలదీశారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని.. సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు కలవరని ప్రశ్నించారు. కిషన్ రెడ్డి వద్దకు వెళ్లి కలిస్తే కిరీటం పోతోందా అని బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డి నిలదీశారు.

# సహకార వ్యవస్థలో ఈ-కేవైసీ అమలు

**పారదర్శకంగా సేవల అమలుకు కృషి**
**కౌలురైతు చట్టం రద్దు చేసి.. త్వరలో కొత్త చట్టం**
**సహకార సంఘాల్లో సభ్యులుగా కౌలు రైతులకు చోటు**
**ఆప్కాబ్ రాష్ట్రస్థాయి సమావేశంలో మంత్రి అచ్చన్నాయుడు**

**విజయవాడ,ఆగస్ట్3(పీపుల్స్ మోటివేషన్) :**

సహకార వ్యవస్థలో ఈ-కేవైసీ అమలు చేసి పారదర్శకంగా సేవలు అందిస్తామని వ్యవసాశాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన కౌలు రైతు చట్టం రద్దు చేసి, త్వరలో కొత్త చట్టం తీసుకొస్తామని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. సహకార సంఘాల ద్వారా రైతులకు అన్ని విధాలా సేవలు అందించి, కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని అన్నారు.విజయవాడలో శనివారం నిర్వహించిన ఆప్కాబ్ రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశానికి అచ్చెన్నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొని పలు కీలక అంశాలపై చర్చించారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన కౌలురైతు చట్టం రద్దు చేసి.. త్వరలో కొత్త చట్టం తెస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రతి కౌలు రైతుకు న్యాయం జరగాలని తెలిపారు. కౌలు రైతులను సహకార సంఘాల్లో సభ్యులుగా చేర్చి రుణాలు ఇస్తామని అన్నారు. నేటి నుంచే వ్యవస్థలో మార్పు రావాలి.. లోపాలు సరిదిద్దాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సహకార సంఘాల్లో అవినీతి జరిగిందని వస్తున్న వార్తలపై విచారణ చేయిస్తామని హెచ్చరించారు. ఆప్కాబ్ వాట్సాప్ బ్యాంకింగ్ సేవలు ప్రారంభిస్తారని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. ఏ ప్రభుత్వానికైనా, ప్రజలకైనా వ్యవసాయం మరియు సహకార సంఘాలు అత్యంత ప్రాధాన్యమైనవి అన్నారు. ఈ రంగాలు లేని సమాజాన్ని కూడా ఊహించలేమన్నారు. 2019లో తీసుకొచ్చిన చట్టాన్ని రద్దు చేసి 2016లో చేసిన చట్టాన్ని అమలు చేస్తామని పేర్కొన్నారు. భూ యజమాని అంగీకారం ఉంటేనే కార్డు ఇవ్వాలని మెలిక పెట్టడంతో, గతంలో వచ్చిన ప్రయోజనాలు కూడా అందక రైతులకు అన్యాయం జరుగుతోందన్నారు. ప్రతి కౌలు రైతుకు బ్యాంక్ రుణాలు, ప్రభుత్వ పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సహకార వ్యవస్థలో ఈ-కేవైసీ అమలు చేసి పారదర్శకంగా సేవలు అందించాలన్నారు. కౌలు రైతులను సహకార సంఘాల్లో సభ్యులుగా చేర్చి రుణాలు అందించాలని, చిట్టచివరి కౌలు రైతుకు కూడా న్యాయం జరగాలన్నదే ప్రభుత్వం లక్ష్యమన్నారు. కమర్షియల్ బ్యాంకులకు ధీటుగా సహకార సంఘాలను తీర్చిదిద్దాలని, నూతన సంస్కరణలతో రైతుల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. సొంత రైతులే వ్యవసాయాన్ని వదిలేస్తున్న నేపథ్యంలో, సాగు బాధ్యతను కౌలు రైతులే తీసుకుంటున్నారని తెలిపారు. మన రాష్ట్రంలో 90 శాతానికిపైగా కౌలు రైతులే వ్యవసాయం చేస్తున్నారన్నారు. సీసీఆర్సీ పేరిట అనాలోచిత చట్టాన్ని తెచ్చి అన్నదాతలను గత ప్రభుత్వం నట్టేట ముంచిందన్నారు. సీసీఆర్సీ కార్డులు రాక, ప్రభుత్వ ప్రయోజనాలు అందక, రైతులు కష్టాల ఊబిలో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, కూటమి ప్రభుత్వం రాకతో రైతాంగానికి మళ్లీ మంచిరోజులు రావాలని, వ్యవసాయానికి ఊతమిచ్చేలా సహకార వ్యవస్థ పనిచేయాలని దిశానిర్దేశర చేశారు. కౌలు రైతులకు రుణాలు సులభంగా అందే పరిస్థితి రావాలని, ఇప్పటికే రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బ్యాంకర్లకు ఆదేశాలు జారీ చేశారన్నారు. ప్రకృతి వైపరీత్యాలు కూడా రైతులను చుట్టుముట్టడటంతో చేతికొచ్చిన పంట పాడవుతోందని, రెక్కలు ముక్కలు చేసుకుని పంట పండించినా రాబడి లేక అన్నదాత తీవ్రంగా నష్టపోతున్నాడన్నారు. ఈ క్రమంలో పెత్తందారులకు కాకుండా పేదరికంలో ఉన్న నిజమైన రైతులకు రుణాలు ఇవ్వాలని, డిజిటైలేజేషన్ తో అక్రమాలకు తావులేకుండా అధికారులంతా సమన్వయంతో పనిచేయాలన్నారు. సహకార సంఘాల్లో అవినీతి జరిగిందని వస్తున్న వార్తలపై విచారణ జరపాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. రైతులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, ప్రతి రైతు భూమిని వెబ్ ల్యాండ్‌లో పెట్టి గత ప్రభుత్వంలో జరిగిన పొరపాట్లు జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఆప్కాబ్ - డీసీసీబీ, సహకార సంఘాల ద్వారా మహిళా సంఘాలకు అధిక శాతం రుణాలను అందించాలన్నారు. అన్ని జిల్లాల్లో ఆప్కాబ్ మరియు డీసీసీబీ శాఖలను విస్తరించి ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించాలన్నారు. అలాగే, సహకార బ్యాంకులకు మరియు సంఘాలకు రావల్సిన బకాయిలను అందజేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. మంత్రి శాఖల అడ్మినిస్ట్రేషన్‌లో తనకంటూ ఒక బ్రాండ్ ఉందని.. తాను సేవలందించే శాఖలకు మరింత వన్నె తీసుకురావడమే తన లక్ష్యమన్నారు.

# రెండు లక్షల ఉద్యోగాల భిక్ష కెసిఆర్‌దే

**ఏ రాష్ట్రంలో కూడా ఇంతగా ఉద్యోగాల భర్తీ చేయలే**
**దానం నాగేందర్ వ్యాఖ్యలు నీచాతి నీచం**
**బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విమర్శలు**

**హైదరాబాద్,ఆగస్ట్3(పీపుల్స్ మోటివేషన్) :**

దేశంలో 2లక్షల 2 వేల ఉద్యోగాలు భర్తీ చేసింది కేసీఆర్ మాత్రమేనని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఏ రాష్ట్రంలో కూడా ఇన్ని ఉద్యోగాలు భర్తీ చేయలేదని ఆయన తెలిపారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద శనివారం పాడి కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. తన సవాలుకు కాంగ్రెస్, బీజేపీ నోరు మెదపడం లేదని విమర్శించారు. నిరుద్యోగుల కోసం తాము కొట్లాడుతుంటే.. దానం నీచమైన మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. దానం మాటలన్నీ నిరుద్యోగులను ఉద్దేశించినవేనని చెప్పారు. దానం బెదిరింపులకు భయపడేవాళ్లు ఎవరూ లేరని స్పష్టం చేశారు. దానం చేసిన వ్యాఖ్యలపైనా కౌశిక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నడిబొడ్డున తిరుగుతున్నా.. ఎక్కడికి రమ్మంటావో చెప్పు అంటూ సవాలు విసిరారు. లక్ష్మారెడ్డి, సుధీర్ రెడ్డి ఉప్పల్‌లో ఉరికించింది మరిచిపోయావా అని ప్రశ్నించారు. దానం నాగేందర్ రెడ్డికి ఎమ్మెల్యే పదవి కేసీఆర్ పెట్టిన భిక్ష అని కౌశిక్ రెడ్డి తెలిపారు. దానం నాగేందర్‌కు సిగ్గుంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ ఇచ్చిన 30వేల ఉద్యోగాలు కూడా సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చినట్లుగా చెప్పుకుంటున్నారని పాడి కౌశిక్ రెడ్డి మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సిగ్గులేకుండా అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. అసెంబ్లీలో శుక్రవారం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్‌పైనా కౌశిక్ రెడ్డి విమర్శలు గుప్పించారు. జాబ్ క్యాలెండర్‌లో ఉద్యోగ ఖాళీల వివరాలు లేవని ఆయన అన్నారు. జాబ్ క్యాలెండర్‌పై ఎవరి సంతకం లేదని పేర్కొన్నారు. తేదీలు, ఉద్యోగ ఖాళీలతో జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి.. ఇప్పుడు సీఎం, డిప్యూటీ సీఎం సిగ్గులేకుండా అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. శాసనసభలో బీఆర్ఎస్ సభ్యులపై ఇష్టమొచ్చినట్లుగా అసభ్య పదజాలంతో దూషించిన దానం నాగేందర్‌పైనా కౌశిక్ రెడ్డి సీరియస్ అయ్యారు. దానం నాగేందర్‌కు ముఖ్యమంత్రి మైక్ ఇప్పించి తమను తిట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో దానం నాగేందర్ సంస్కారం లేకుండా మాట్లాడారని మండిపడ్డారు.

# పేదల గృహ నిర్మాణ పనులు వేగవంతం

**గృహ నిర్మాణ శాఖాధికారులను ఆదేశించిన కలెక్టర్**

**ఏలూరు,ఆగస్ట్3(పీపుల్స్ మోటివేషన్):**

జిల్లాలో పేదల గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి గహ నిర్మాణ శాఖాధికారులను ఆదేశించారు. జిల్లాలో పేదల గృహ నిర్మాణ పనులపై కలెక్టరేట్ నుంచి మండల స్థాయి గృహ నిర్మాణ శాఖ సిబ్బందితో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పట్టణ, గ్రామీణ పథకాల కింద లక్షా 3 వేల 264 ఇళ్లను పేదలకు మంజూరు చేసినట్లు తెలిపారు. వాటిలో 36,480 ఇళ్లు పూర్తయ్యాయన్నారు. 45,703 ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఇంకా 21,806 ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించాల్సి ఉందని తెలిపారు. పేదల గృహ నిర్మాణ పనుల ప్రగతిపై రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతిస్తున్న దృష్ట్యా, వీటి నిర్మాణ పనులు వేగవంతం చేసి, వంద రోజుల్లో లక్ష్యాలను పూర్తిచేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించామన్నారు. జిల్లాలో వివిధ దశల్లో ఉన్న ఇళ్ల నిర్మాణ పనులను జిల్లా వ్యాప్తంగా రోజుకు 337 ఇళ్లకు సంబంధించి ప్రస్తుతం ఉన్న దశ నుండి తదుపరి దశకు తీసుకువెళ్లాలని తెలిపారు. అదేవిధంగా రోజుకు 41 ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేసేలా మండలాల వారీగా లక్ష్యాలను నిర్ణయించడం జరిగిందన్నారు. మండల స్థాయి గృహ నిర్మాణ శాఖల అధికారులు, ఇంజినీరింగ్ సిబ్బంది వారికి కేటాయించిన లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాల్సిందేనన్నారు. ఇళ్ల నిర్మాణ ప్రగతిని తాను ప్రతిరోజూ సమీక్షిస్తానని, లక్ష్య సాధనలో వెనుకబడిన అధికారులు, సిబ్బందిపై చర్యలుంటాయని కలెక్టర్ హెచ్చరించారు. కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు అధికారి సిహెచ్.శ్రీనివాసరావు, ఇఇలు జి.రామకృష్ణ, డి.రమాకాంత్, ప్రభృతులు పాల్గొన్నారు.

# తల్లిపాలు పుట్టిన బిడ్డకు అమృతం





**తల్లిపాల సంస్కృతిని ప్రోత్సహిద్దాం**

**తల్లిపాల వారోత్సవాలలో అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎమ్‌లు**

**ప్యాపిలి, ఆగస్టు 03 (పీపుల్స్ మోటివేషన్):-**

పుట్టిన బిడ్డకు తల్లిపాలు అమృతములా పనిచేస్తాయని, బిడ్డ సంపూర్ణ ఆరోగ్యానికి, ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో అవసరమని మండలం లోని సిద్ధనగట్టు, కొమ్మమర్రి, ఆలేబాద్ తాండా, సీతమ్మ తాండా గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాలలో ఏ ఎన్ ఎమ్ లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు గర్భిణీ స్త్రీ లకు తల్లిపాల వారోత్సవాల సందర్భంగావారు మాట్లాడుతూ తల్లి పాల విశిష్టతను తెలిపే రీతిలో ప్రతి సంవత్సరం ఆగష్టు నెల మొదటి వారం రోజులు తల్లిపాల వారోత్సవాలు జరుపుతారని, పిల్లలకు తల్లిపాలు ఇవ్వకుంటే భవిష్యత్తులో పలు విధాలైన ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు. తల్లి పాలు అమృతంతో సమానమని కావున ప్రతి ఒక్కరూ తల్లి పాల వలన కలిగే ప్రయోజనాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. బిడ్డకు పాలు ఇవ్వడం ఇటు తల్లికి, వాటిని తాగడం అటు బిడ్డకు చాలా మేలు చేస్తుందన్నారు. తల్లిపాలు తాగడం వలన బిడ్డ శారీరక, మానసిక ఎదుగుదలతో పాటు రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. పాలివ్వడం వల్ల తల్లి బిడ్డల మధ్య బంధం కూడా బలపడుతుందన్నారు. పుట్టిన బిడ్డకు తొలి ఆహారం, తొలి టీకా కూడా తల్లిపాలేనని మొదటిగా వచ్చే పాలను కొలస్ట్రం లేదా ముర్రుపాలు అంటామని, ఇవి చాలా చిక్కగా, పసుపు రంగులో ఉంటాయని, వీటిల్లో హై ప్రోటీన్లు, బేబి గ్రోత్ కు కావలసినవి, యాంటీబాడీస్ దొరుకుతాయన్నారు వీటి వలన తల్లికి బిడ్డకు మధ్య అనుబంధం ఉంటుందని, ఎనబై కోట్ల జీవరాశుల్లో ఏ మాత్రం ఆలోచన లేకుండా క్షీరదాలన్ని తల్లిపాలే తమ బిడ్డకు అందజేసి పెంచుతాయన్నారు. తల్లిపాలు పుట్టిన పసి పిల్లలకు శక్తితో పాటు, శారీరక అనారోగ్య సమస్యలు, మానసిక పరమైన సమస్యలను దరిచేరనియ్యవు. తల్లి బిడ్డకు తన చను పాలు ఇవ్వడం వలన బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతుంది. అంతేకాకుండా తల్లికి కూడా మేలు జరుగుతుంది. బిడ్డ పుట్టినప్పటి నుంచి కనీసం ఆరు నెలల వరకు పసి పిల్లలకు తల్లిపాలను పట్టించడం ఎంతైనా అవసరమని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేబాద్ ఏ ఎన్ ఎమ్ సునీతమ్మ, అంగన్వాడి కార్యకర్త సుజాత, ఆశ కార్యకర్తసరోజ,హెల్పర్ లక్ష్మీబాయి కొమ్మమర్రి అంగన్వాడి కార్యకర్త రామేశ్వరమ్మా, సిద్ధనగట్టు అంగనవాడి కార్యకర్త అరుణ, సీతమ్మ తండా కార్యకర్త పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## నేడు చెన్నూరులో శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి 95వ జయంతి

**చెన్నూరు, ఆగస్టు 03 (పీపుల్స్ మోటివేషన్):-**



మండల కేంద్రమైన చెన్నూరు పడమటి వీధిలో వెలసిన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి 95వ జయంతిని ఆదివారం అమావాస్య రోజున నిర్వహించేందుకు ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం ఐదు గంటలకు సుప్రభాత సేవ.6 గంటలకు గణపతి పూజ నిర్వహిస్తున్నారు. ఉదయం 8 గంటలకు అమ్మవారికి 9 నదుల నుంచి సేకరించిన జలముతో పంచామృత అభిషేకం నిర్వహిస్తున్నారు. ఉదయం 11 .30 గంటలకు అమ్మవారికిఊంజల సేవ నిర్వహిస్తున్నారు. అమ్మవారిని దర్శించుకునే భక్తుల కోసం ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేస్తున్నారు. అమ్మవారు శాకాంబరి ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనము ఇవ్వడం జరుగుతుంది.మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్నసంతర్పణ ఏర్పాటు చేశారు. రాత్రి 8 గంటలకు భజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించి సల్వ పందిర్లు ఏర్పాటు చేశారు.

## సీఎం చంద్రబాబుకు ధన్యవాదములు తెలిపిన నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు ఎంపీ. బైరెడ్డి శబరి

**మట్టి మిద్దె కూలి ఒకే కుటుంబంలో నలుగురు చనిపోయిన ఘటనపై చలించిన సీఎం చంద్రబాబు**

**తల్లిదండ్రులు, తోబుట్టువులను కోల్పోయి అనాథగా మిగిలిన బాలికకు రూ.10 లక్షల సాయం ప్రకటించిన చంద్రబాబు**

**బాలిక సంరక్షణ బాధ్యత తీసుకుంటామని సీఎం ప్రకటన**




**నంద్యాల/ చాగలమర్రి, ఆగష్టు 02 (పీపుల్స్ మోటివేషన్):-**


నంద్యాల జిల్లా, చాగలమర్రి మండలం చిన్నవంగలి గ్రామంలో అర్థరాత్రి సమయంలో మట్టి మిద్దె కూలి ఒకే కుటుంబంలో నలుగురు మృతి చెందిన ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని అన్నారు. ఇంట్లో నిద్రిస్తున్న కుటుంబంపై అర్థరాత్రి మట్టి మిద్దె కూలడంతో చిన్నవంగలి గ్రామానికి చెందిన తల్లపురెడ్డి గురుశేఖర్ తో పాటు ఆయన భార్య, ఇద్దరు పిల్లలు చనిపోయారు. వర్షాలకు నాని మిద్దె కూలిపోయింది. దీంతో నిద్రలోనే గురుశేఖర్ రెడ్డి తో పాటు భార్య దస్తగిరమ్మ, కుమార్తెలు పవిత్ర, గురులక్ష్మి ప్రాణాలు కోల్పోయారు. రెండో కుమార్తె తల్లపురెడ్డి గురు ప్రసన్న(15) ప్రొద్దుటూరులో 10వ తరగతి చదువుకుంటోంది. రాత్రికి రాత్రి కుటుంబంలో తల్లిదండ్రులతో సహా తోబుట్టువులు చనిపోవడంతో ప్రసన్న అనాథ అయ్యింది. ఈ ఘటనపై సమాచారం తెప్పించుకున్న ముఖ్యమంత్రి ప్రసన్నకు అండగా ఉంటామన్నారు. ప్రభుత్వం తరుపున రూ.10 లక్షల సాయం ప్రకటించారు. ప్రస్తుతం ప్రసన్న తన నాయనమ్మ తల్లపురెడ్డి నాగమ్మ(70) సంరక్షణలో ఉందని అధికారులు వివరించారు. ప్రసన్న పేరుతో రూ.10 లక్షలు డిపాజిట్ చేయడంతో పాటు....వృద్ధురాలైన నాగమ్మకు కూడా రూ.2 లక్ష సాయం అందించాలని సీఎం అధికారులను అదేశించారు. జిల్లా అధికారులు ఆ బాలికను కలిసి ధైర్యం చెప్పాలని సూచించారు. చిన్న వయసులో తల్లిదండ్రులను, తోబుట్టువులను కోల్పోయిన ఆ బాలికకు అండగా నిలవాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. మరోవైపు పార్టీ పరంగా కూడా ప్రసన్నకు బాసటగా నిలుస్తామని సీఎం అన్నారు. బాలిక సంరక్షణ, విద్య విషయంలో పార్టీ నుంచి కూడా అండగా ఉంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. భాదితులకు అండగా సీఎం చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించినందుకు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్. బైరెడ్డి శబరి ధన్యవాదములు తెలిపారు. ప్రభుత్వ సహాయంతో పాటు భాధిత ప్రసన్న భవిష్యత్ లో ఉన్నత చదువులకు అయ్యే ఖర్చు మొత్తం తానే భరిస్తానని ఎంపీ బైరెడ్డి శబరి హామీ ఇచ్చారు. తల్లిదండ్రులను కోల్పోయిన బాధిత ప్రసన్న తన పూర్తి సహకారం ఉంటుందని ఆమె చెప్పారు.

## కర్నూలుకు తరలిపోతున్న నంద్యాల రైతు శిక్షణ కేంద్రం (ఏరువాక కేంద్రం)




**నంద్యాల, ఆగష్టు 03 (పీపుల్స్ మోటివేషన్) :**

నంద్యాల జిల్లా కేంద్రం లోని ఏరువాక కేంద్రాన్ని (రైతు శిక్షణా కేంద్రం) కర్నూలు జిల్లాకు తరలింపు పై నంద్యాల రైతుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నంద్యాల రైతులకు ఎంతో ఉపయోగపడే ఈ ఏరువాక కేంద్రాన్ని (రైతు శిక్షణ కేంద్రం) నంద్యాల జిల్లా కేంద్రం లో లేకుండా కర్నూలు జిల్లాకు అధికారులు తరలిస్తున్నారు. ఈ తరలింపుకు సంబంధించిన ఆర్డర్ కాపీని కూడా విడుదల చేశారు. ఈ ఏరువాక కేంద్రం (రైతు శిక్షణ కేంద్రం) వల్ల నంద్యాల జిల్లా రైతులు తమ పంటలపై సమస్యలను నివృత్తి చేసుకోవడం శాస్త్రవేత్తలతో మమేకమై వారి పంట దిగుబడిని పెంచుకునేందుకు సలహాలు సూచనలు తీసుకునేందుకు ఈ ఏరువాక కేంద్రం ఎంతో ఉపయోగపడుతుంది. జిల్లాల విభజన జరిగిన తర్వాత నంద్యాలలో పెట్టిన ఏరువాక కేంద్రాన్ని రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా జిల్లా అధికారులకు తెలియకుండా ఈ ఏరువాక కేంద్రాన్ని కేవలం ఆచార్య ఎన్జీరంగా యూనివర్సిటీ పెద్దల స్వార్థం కోసం ఈ కేంద్రాన్ని బదిలీ చేస్తున్నట్లు తెలుస్తోంది. నంద్యాల జిల్లా కేంద్రంలోనే ఈ ఏరువాక కేంద్రాన్ని నిలబెడితే బాగుంటుందని రైతులు కోరుతున్నారు.



ACHARYA N.G.RANGA AGRICULTURAL UNIVERSITY
Administrative Office: Lam, Guntur – 522 034, A.P.

Memo.No.14644/Extn/A1/2021 Dated:31.07.2024

Sub:- ANGRAU – Extension – DAATTC, Nandyal - Shifting of DAATTC, Nandyal to Kurnool District on or before **14.08.2024** along with the Staff – Orders – Issued.

Ref: 1. Lr.No. Nil, dated: Nil, representation received from the farmers of Kurnool District.
2. Proceedings of the University Officers Meeting held on 22.07.2024 at 03.00 P.M. in the Board Meeting Hall, Administrative Office, Lam, Guntur under Item No.04.

###

Under the circumstances explained vide reference 1st and resolution vide reference 2nd cited, it is decided to shift DAATTC, Nandyal to Kurnool District **on or before 14.08.2024,** to serve the farmers of Kurnool district.

In this connection, the Associate Director of Research (ADR), RARS Nandyal is informed to make necessary arrangements for shifting of DAATTC, Nandyal to Kurnool District and it is further informed that, the ADR & Coordinator, DAATTC, Nandyal to request the District Collector and Magistrate of Kurnool District for allotment of office rooms to accommodate the DAATTC, Kurnool and submit the compliance report to the undersigned.

G. RAMACHANDRA RAO
REGISTRAR

To
The Coordinator, DAATTC, Nandyal.
The Associate Director of Research, RARS, Nandyal.
Cc: to all the University Officers of ANGRAU.
Cc: to all the Associate Directors of Research of RARSs of ANGRAU.
Cc: to all the Coordinators of DAATTCs of ANGRAU.
Cc: to all the Programme Coordinators of KVKs of ANGRAU.
Cc: to all the Heads of Research Stations / Schemes of ANGRAU.
Cc: to all the Associate Deans of Colleges of ANGRAU.
Cc: to all the Principals of Polytechnics of ANGRAU.
Cc: to all the Engineering Divisions / Sub Divisions of ANGRAU.
Cc: to all the Assistant Comptrollers, RAOs of ANGRAU.
Cc: to all the Sections in the Administrative Office, ANGRAU, Lam, Guntur.
Cc: to the PAIO, AI&CC, ANGRAU, Lam, Guntur.
Cc: to the Associate Professor & Head, ODLC, ANGRAU, Lam, Guntur.
Cc: to P.S. to the Vice-Chancellor, ANGRAU, Guntur.
Cc: to P.A. to the Registrar, ANGRAU, Guntur.
Sf./Sc.

// FORWARDED :: BY ORDER //

SUPERINTENDENT

Scanned with OKEN Scanner

## సీఎఫ్ఎల్ ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమం

**ఓర్వకల్లు, ఆగష్టు 03 (పీపుల్స్ మోటివేషన్):-**




శనివారం రోజు ఓర్వకల్ మండలం, నన్నూరు గ్రామంలో ఆర్బిఐ ఎస్ ఎస్ టి సీఎఫ్ఎల్ ఎన్జీవో (సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్) ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు బ్యాంకులలో అకౌంట్ ఓపెన్ చేయడం, బ్యాంకు లావాదేవీలు, సైబర్ భద్రతా మరియు నేరాలు, ప్రభుత్వ ఆర్థిక పథకాలు, వాటిపై అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్థానిక బుక్ కీపర్ మద్దిలేటి, ఎస్ ఎస్ టి కౌన్సిలర్లు ఎస్ రమేష్, కే జగదీశ్వర చారి పాల్గొన్నారు.

## న్యాయవాది సుబ్బరామిరెడ్డిపై దాడిని ఖండిస్తున్నాం

**సివిల్ పంచాయతీలో పోలీసుల జోక్యం తగదు**

**రోపా జనరల్ సెక్రెటరీ అడ్వకేట్ కోనేటి వెంకటేశ్వర్లు ఖండన**

**కర్నూలు, ఆగష్టు 03 (పీపుల్స్ మోటివేషన్):-**

సివిల్ పంచాయతీ విషయంలో పోలీసుల జోక్యం తగదని రాయల అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రోపా జనరల్ సెక్రెటరీ అడ్వకేట్ కోనేటి వెంకటేశ్వర్లు అన్నారు. సీనియర్ న్యాయవాది సుబ్బరామిరెడ్డి పై సివిల్ పంచాయతీ విషయంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజా రెడ్డి ప్రవర్తించిన తీరును రోపా ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యవర్గం తరుపున ఖండిస్తున్నామని తెలిపారు. సివిల్ కేసు విషయంలో సిఐ రాజారెడ్డి కాలర్ పట్టుకుని జీపులో ఎక్కించుకొని స్టేషనుకు తీసుక వెళ్లి, అమర్యాదగా ప్రవర్తించినందుకు సిఐ పైన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి చర్యలు మునుముందుకు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం, డీజీపీ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. న్యాయ కోసం పోరాడే న్యాయవాదులకే అన్యాయం జరిగితే సామాన్యుల పరిస్థితి ఏంటో రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించాలని, న్యాయ వాద రక్షణా చట్టాలను రాజస్థాన్, ఢిల్లీ, కర్ణాటక రాష్ట్రాలలో అమలు చేసిన విధంగా కఠినముగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రోపా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# ఎన్డీఏ కూటమి పొత్తులో భాగంగా... స్థానిక నామినేట్ పోస్టుఇవ్వాలి

**డోన్, ఆగస్టు 03 (పీపుల్స్ మోటివేషన్):-**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టులు ఇస్తున్న సందర్భంగా మన డోన్ నియోజకవర్గం లో బిజెపి నాయకులకు అవకాశం కల్పించాలని డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ని బిజెపి ముఖ్యనాయకులు కలిచారు ఈ కార్యక్ర మంలో నియోజకవర్గంలోని మండలాల బిజెపి మండలాధ్యక్షులు మరియు ముఖ్య నాయ కులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అత్యధిక సీట్లతో గెలిపించిన రాష్ట్ర ప్రజలకు, డోన్ నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియ జేస్తున్నా మని,. దేశంలో నరేంద్ర మోడీ సారధ్యంలో ఆంధ్ర రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్,పురందేశ్వరి సారథ్యంలో డబల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటు కావడం చాలా శుభపరిణా మామని, ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి ఎన్డీఏ కూటమి తోనే సాధ్యమని, డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి సతీమణి సుజాతమ్మతో డోన్ నియోజకవర్గం బిజెపి నాయకులు ఆమెను సన్మానించడం జరిగినది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్నా మని, ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి అందులోనూ డోన్ నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్యకు ఒక పరిష్కారం చూపడానికి జాబ్ మేళా



పెట్టినందుకు చాలా సంతోషమని హర్షం వ్యక్తం చేశారు. అభివృద్ధికి అడుగులు వేస్తుందని, డోన్ ఎమ్మెల్యేగా కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి విజయం కోసం కృషిచేసిన ఎన్డీఏ పార్టీ నాయకులకు జిల్లా బిజెపి పార్టీ తరఫున శుభాకాంక్షలు తెలుపుతున్నామని, ప్రభుత్వ నామినేట్ పోస్టుల్లో కూటమి పొత్తులో భాగంగా బిజెపి నాయకులకు అవకాశం కల్పించా లని, ఆశావాహులు తమ వ్యక్తిగత బయోడేటా జిల్లా పార్టీకి తెలియజేస్తే రాష్ట్రపార్టీకి పంపడం జరుగుతుందని, స్థానిక నామినేట్ పోస్టులో అవకాశం కల్పించే విధంగా పార్టీ మీకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోబిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేసీ మద్దిలేటి డోన్ పట్టణ కో ఆర్డినేటర్ కోడి అశోక్ ప్యాపీలి బేతంచెర్ల మండల అధ్యక్షులు దామోదర్ నాయుడు దాదాగాళ్ల ఆంజనేయులు ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అవుకు వెంకటేశ్వర్లు ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు భరణి రమేష్ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు దేవేంద్ర జిల్లా నాయకులు సిసంగుంతల విజయ్ యాదవ్, సందే అంజనయ్య టైలర్ నాగార్జున,పోలా వెంకటేశ్వర్లు శివ మామిళ్లపల్లి మద్దిలేటి భరణి చంద్ర,ఆచారితదితరులు పాల్గొన్నారు.

## మా వెంచర్ పై వస్తున్న ఆరోపణలు అవాస్తవం

**వెంచర్ యజమాని వీ.పురుషోత్తం రెడ్డి**
**ప్రభుత్వ భూమి కాదు పట్టా భూమి**
**పట్టా భూములోనే వెంచర్ వేశాం**
**వెంచర్‌పై వస్తున్న ఆరోపణలు అవాస్తవం**
**మేము గవర్నమెంట్ చట్టాలకు, జి.ఓ. లకి లోబడే పని చేస్తున్నాము**
**కూడా వారు నిర్ణయించిన హద్దుల్లోనే వెంచర్ వేషం**
**మండల విలేజ్ సర్వేయర్లు, ఎమ్మార్వో, ఆర్ఐ మరియు డిపార్ట్మెంట్ వాళ్లు వచ్చి రీ సర్వే చేసి మా హద్దుల్లో వెంచర్ లో మేమున్నామని నిర్ణయించారు**
**రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ సొంత ఖర్చులతో చెరువులోకి నీరు పైప్ లైన్ ద్వారా ఏర్పాటు చేశాం.**
**వెంచర్ యజమాని వి. పురుషోత్తం రెడ్డి**

**ప్యాపిలి, ఆగష్టు 03 (పీపుల్స్ మోటివేషన్):-**

ప్యాపిలి పట్టణ శివార్లలోని కస్తూరిబా స్కూల్ కి ఎదురుగా ఉన్న మా వెంచర్ వేశాం, ఆ వెంచర్ పై వస్తున్న ఆరోపణలు అవాస్తమన్ని వెంచర్ యజమాని వి .పురుషోత్తం రెడ్డి శనివారం ఓ ప్రకటనలో ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా వెంచర్ పై తప్పుడు సమాచారం చేస్తున్నారని,ప్రభుత్వస్థలాన్ని కానీ, చెరువును కానీ ఎక్కడ కూడా ఒక్క సెంటు భూమిని ఆక్రమించుకోలేదు. అది మా సొంత పట్టా భూమి. మేము గవర్నమెంట్ చట్టాలకు, జి.ఓ. లకి లోబడే పని చేస్తున్నాము, కర్నూల్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కు ఆరోపణల మీదే 15 రోజుల క్రితం కుడా వారు నిర్ణయించిన హద్దుల్లోనే మేము వెంచర్ చేశామన్నారు. ఆరోపణలు మీదే 15 రోజుల క్రితం మండల విలేజ్ సర్వేయర్లు, ఎమ్మార్వో, ఆర్ఐ మరియు డిపార్ట్మెంట్ వాళ్లు వచ్చి రీ సర్వే చేసి మా హద్దుల్లో ఉన్నామని అన్నారు. మేమే మా సొంత పట్టా భూమిని కర్నూల్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కుడా వారి పర్మిషన్ తీసుకొని ప్యాపిలి పంచాయితీకి సుమారు ఐదున్నర ఎకరాల భూమి ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం ఐదున్నర కోట్లు విలువ చేసే భూమిని (రోడ్లు, పార్కు) పంచాయతీ కి రిజిస్టర్ చేశాము, భవిష్యత్తులో ఈ వెంచర్లో వీధిదీపాలు, డ్రైనేజ్ పైప్ లైన్లు, రోడ్లు క్లీనింగ్ పంచాయతీ వారు చేయుటకు వీలుగా 29 లక్షలు రూపాయలను గవర్నమెంట్ కు మేము చెల్లించాము. గ్రామ పంచాయతీ వారు కోరిన ప్రకారం గ్రామ ప్రజల కోసం మా సొంత డబ్బు సుమారు యాభై వేల రూపాయలు వెచ్చించి మంచినీటి బోరులో పైపులు మరియు పైపు లైన్ వేశాము. దేశానికి వెన్నుముక లాంటి రైతు అలాంటి రైతులకు ఇబ్బందులు కల్గించే పరిస్థితి ఎప్పటికీ తేమని అన్నారు. రైతులు లకు తమ సొంత ఖర్చులతో ఎలాంటి ఇబ్బందులు వున్న తామే సారి చేస్తామని అన్నారు. అన్ని అనుమతులతో ఈ వెంచర్ వేశాము. ఈ వెంచర్ లో ఎలాంటి ఆరోపణలు లేవుని స్వచ్ఛందంగా వినియోగదారులు ఉంటే కొనుగోలు చేయవచ్చని, ఎలాంటి అనుమానాలకు తావు లేదని స్వచ్ఛందంగా ప్లాట్లు కొనడానికి ముందుకు రావాలని ఈ ప్రకటన ద్వారా వెంచర్ యజమాని వీ.పురుషోత్తం రెడ్డి తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణపై నిరసనలు



**నందికొట్కూరు, ఆగష్టు 03 (పీపుల్స్ మోటివేషన్):-**

ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును నిరసిస్తూ నందికొట్కూరు పట్టణంలో మాల మహానాడు తాలూకా నాయకుడు ఏసీ నగేష్ ఆధ్వర్యంలో నాయకులు నిరసనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మాల మహానాడు జిల్లా నాయకులు అబ్రహం , పట్టణ కార్యదర్శి మనోహర్ దాస్ పాల్గొన్నారు. అనంతరం ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాల మహానాడు సీనియర్ నాయకుడు డాక్టర్ రాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 341, 14, 15, 16, 18, నిబంధనలను ప్రతి ఒక్కరు గౌరవించాలని, పార్లమెంట్లో బిల్లు పెట్టకుండా మెజారిటీ సభ్యుల ఆమోదం పొందకుండా ఎస్సీ వర్గీకరణ ఎలా చేస్తారని ఆయన ప్రశ్నించారు. అదేవిధంగా 2004లో ఐదుగురు న్యాయమూర్తులతో సుప్రీంకోర్టు ధర్మాసనం వర్గీకరణ చెల్లదని రాష్ట్రాలకు అధికారం లేదని తీర్పునిచ్చిందని మరి 20 సంవత్సరాల తర్వాత అదే తీర్పుకు వ్యతిరేకంగా ఏడుగురి ధర్మాసనం వర్గీకరణ చేయమని రాష్ట్రాలకు అధికారాలు ఇవ్వడం చాలా బాధాకరమని అన్నారు. ఏడుగురు ధర్మాసనంలో ఒకరైన జస్టిస్ బేల త్రివేది కులాల జాబితాను మార్చడానికి వీలులేదని విడిగా ఇచ్చిన తన అసమ్మతిన తీర్పులో చెప్పడం జరిగిందన్నారు. అదేవిధంగా మన మల జాతిలో ఉన్న రాజకీయ ప్రతినిధులు ఎక్కడ ఉన్నారు బయటకు రావాలని, ఎస్సీ వర్గీకరణ విషయంలో మాలలకు జరుగుతున్న అన్యాయంపై పార్లమెంట్లో నోరు మెదపాలని ఆయన హెచ్చరించారు. త్వరలోనే 9 మందితో కూడిన ధర్మాసనాన్ని ఆశ్రయించి మాల జాతికి జరిగిన అన్యాయం పై ఆపిల్ వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు ఉదయ్, మురహరి రాజన్న, సగినేల రమణ, డాక్టర్ కృపాకర్, వెంకటస్వామి, ప్రసాద్, పార్థుడు, అనిల్, దినేష్ పాల్గొన్నారు.

## ఆంధ్ర రాష్ట్రంలో ఉద్యోగ అవకాశాలను కల్పించడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం

**ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి**





**డోన్, ఆగష్టు 03 (పీపుల్స్ మోటివేషన్):-**

ఆంధ్ర రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా తెలుగుదేశం పార్టీ తరపున తొలి మెగా జాబ్ మేళా ను డోన్ పట్టణంలోని సాయి శ్రీ డిగ్రీ కాలేజ్ నందు డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు డోన్ నలుమూలల నుండి కొన్ని వేల మంది నిరుద్యోగులు హాజరయ్యారు.దాదాపుగా 18 కంపెనీల ప్రజాప్రతినిధులు నిరుద్యోగులను ఉద్దేశించి తమ కంపెనీలలో ఎటువంటి సౌకర్యాలు కంపెనీలో పనిచేయుటకు కావలసిన అర్హతల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి మీడియా ద్వారా మాట్లాడుతూ రానున్న ఐదేళ్లలో ఆంధ్ర రాష్ట్రంలోని నిరుద్యోగం అనేది పూర్తిగా రూపుమాపి ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే మా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యొక్క లక్ష్యమని డోన్ పట్టణంలో జరుగుతున్న మెగా జాబ్ మేళాను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని మంచి ఉద్యోగాలలో చేరి వారి కుటుంబాన్ని సంతోషంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోట్రికే హరికిషన్, వివిధ కంపెనీల మేనేజర్లు,నిరుద్యోగులు పట్టణ ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అప్పుడే పుట్టిన శిశువులకు తల్లి పాలు శ్రేష్టకరం



**చెన్నూరు, ఆగష్టు 03 (పీపుల్స్ మోటివేషన్):-**

తల్లిపాలు బిడ్డకు శ్రేష్టకరమని పుట్టిన పిల్లలకు ఒక గంటలోపు వచ్చే పసుపు పచ్చని పాలను బిడ్డకు ఇవ్వడం వలన బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి లభిస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ గుర్రమ్మ తెలిపారు, తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం చెన్నూరు- 1 తూర్పు హరిజనవాడ అంగన్వాడి సెంటర్ నందు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఐ సి డి ఎస్ సూపర్వైజర్ గురమ్మ మాట్లాడుతూ తల్లిపాల వారసువాలలో భాగంగా ఆగస్టు 1వ తేది నుండి 7వతేది వరకు మండల వ్యాప్తంగా అన్ని అంగన్వాడి కేంద్రాలలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు, ఈ సందర్భంగా ఆమె అంగన్వాడి కేంద్రంలో గల గర్భవతులకు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను గురించి తెలపడం జరిగింది, అలాగే తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి శ్రేష్టము అలాగే పుట్టిన పిల్లలకు 1గంట లోపు వచ్చే పసుపు పచ్చని పాలను బిడ్డ కు ఇవ్వడం వలన బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి లభిస్తుందని రెండు సంవత్సరాల వయసు వచ్చేంత వరకు కూడా తల్లిపాలన అందించవలసినదిగా ఆమె సూచించారు,అలాగే బాల్య వివాహాలను నిర్మూలించే దిశగా అడుగులు వేయమన్నారు. పిల్లలు పుట్టిన వెంటనే వారికి వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని తెలిపారుఈ కార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శి చంద్రకళ, ఏఎన్ఎం జ్యోత్స్న, అంగన్వాడీ టీచర్లు,ఆశా వర్కర్ లు గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## ఎస్బీఐ ఖాతాదారులకు కేంద్రం హెచ్చరిక !

**ఎస్బీఐ పేరుతో ఫోన్లకు ఫేక్ మెసేజ్**
**మీ ఎస్బీఐ ఖాతాకు రివార్డ్స్ పాయింట్స్ అంటూ కేటుగాళ్ల మెసేజ్**
**వాటిని క్లైమ్ చేసుకునేందుకు ఎస్బీఐ రివార్డ్స్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోలంటూ సూచన**
**ఇలాంటి సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కేంద్రం హెచ్చరిక**

**డిల్లీ, ఆగష్టు 03 (పీపుల్స్ మోటివేషన్):-**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) ఖాతాదారులకు అలర్ట్! మీ ఎస్బీఐ ఖాతాకు రివార్డ్స్ పాయింట్స్ ఉన్నాయని, వాటిని క్లైమ్ చేసుకునేందుకు ఎస్బీఐ రివార్డ్స్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండంటూ ఓ ఫేక్ మెసేజ్ తాజాగా సర్క్యులేట్ అవుతోంది. దీని పట్ల అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం హెచ్చరించింది. ఈ నకిలీ ఎస్ఎంఎస్‌లకు ఎట్టిపరిస్థితుల్లోనూ స్పందించవద్దని ఎస్బీఐ ఖాతాదారులకు సూచించింది. వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను పంచుకోవద్దని వెల్లడించింది. ఈ మేరకు పీఐబీ ఫ్యాక్ట్ చెక్ తన అధికారిక ఎక్స్ (ట్విట్టర్) హ్యాండిల్ లో ఈ హెచ్చరికను షేర్ చేసింది. అయితే, ఎస్బీఐ బ్యాకింగ్‌కు సంబంధించి ఫేక్ మెసేజ్‌లు సర్క్యులేట్ కావడం ఇదే మొదటిసారి కాదు.

**ఫేక్ మెసేజ్‌లో ఏముందంటే..**

"ప్రియమైన కస్టమర్, మీ ఎస్బీఐ నెట్‌బ్యాంకింగ్ రివార్డ్ పాయింట్‌ల (రూ. 9980.00) గడువు నేటితో ముగుస్తుంది! ఇప్పుడు ఎస్బీఐ రివార్డ్ యాప్ ఇన్‌స్టాల్ ద్వారా రీడీమ్ చేసుకోండి. నేరుగా మీ ఖాతాలో నగదు డిపాజిట్ అవుతుంది" అనేది ఫేక్ మెసేజ్ సారాంశం. ఇలాంటి సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కేంద్రం హెచ్చరించింది.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
ఆదివారం । ఆగస్టు । 4 । 2024



# ప్రకృతిలో తీయనైన వరం స్నేహం





## నేడే స్నేహితుల దినోత్సవం

స్నేహాని కన్న మిన్న లోకాన లేదురా.. కడదాక నీడలాగ నిను వీడి పోదురా..,దోస్త్ మేరా దోస్త్ తూహీ మేరా జాన్.. వాస్తవం రా దోస్త్.. నువ్వే నా ప్రాణం" అంటూ సినీ కవులు కవిత్వం రాసినా.. స్నేహానికి ఉన్న గొప్పదనం ఎన్ని రకాలుగా చెప్పినా వర్ణించేందుకు వీలుకానిదే...! అమ్మ అనే పదం తర్వాత ఆత్మీయతను ధ్వనింపజేసే ఏకైక పదం స్నేహం. స్నేహం అనేది ఆ దేవుడిచ్చిన గొప్ప వరం. అమ్మా, నాన్న, అక్క, తమ్ముడు, చెల్లెలు, అన్న మొదలైన బంధాలను ఆ దేవుడే సృష్టించి ఇచ్చినా స్నేహితులను మాత్రం మననే ఎంచుకోమన్నాడు. అందుకే మంచి స్నేహాన్ని సంపాదించుకుని భద్రంగా కాపాడుకుంటే అది మన జీవితాన్ని సంతోషంగా ఉంచుతుంది. అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం గొప్పదనం ఏంటో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం..!!

భరించడమే నిజమైన స్నేహం..!హొస్నేహితుడి కోపాన్ని..లోపాన్ని భరించడమే నిజమైన స్నేహం..!హొఎదుటి వాడిలోని కోపాన్ని, లోపాన్ని భరించే వాడే నిజమైన స్నేహితుడు అంటారు. స్నేహం అనేది ఇలా ఉండాలి, అలా ఉండాలి అంటూ దానికి ఒక నిర్ధిష్టమైన లెక్కలు, అంచనాలు ఉండవు. మనకు గురువులా బోధించి, దారి చూపి, తప్పు చేసినప్పుడు మందిలించే వ్యక్తి నిజమైన స్నేహితుడు. మంచి స్నేహితుల మధ్య ఎటువంటి మొహమాటాలు, రహస్యాలు ఉండవు. అవసరమైనప్పుడు నిస్సంకోచంగా తమ కష్టసుఖాలు ఒకరికొకరు పంచుకుంటారు. కష్ట సమయంలో కలత చెందిన మనసుకి వెన్నలా చల్లదనాన్ని, ప్రశాంతతను కలిగించే దివ్య ఔషధం స్నేహం.తమకు అవసరమైనప్పుడు కనీసం మాట సాయం చేయడానికైనా ఆప్తమిత్రులు ఉన్నారనే భావం మన కష్టాల తీవ్రతను తగ్గిస్తుంది. వారితో చర్చించి సమస్యకు పరిష్కారం కనుక్కొనాలనే ఆలోచనను కూడా కలిగిస్తుంది.మనసుకు దగ్గరగా ఉండేదే స్నేహం..!హొకంటికి దూరమైనా మనసుకు దగ్గరగా ఉండేదే స్నేహం..!హొప్రతీ రోజు మాట్లాడుకోకున్నా అవసరమైనప్పుడు మనకు ధైర్యం, ఓదార్పు చెప్పే నేస్తం ఉన్నాడనే నమ్మకం మనకు కొండంత ధైర్యాన్ని, మనసుకు ఉపశమనాన్ని ఇస్తుంది. అందుకే నిజమైన స్నేహితుడు కంటికి దూరమైనా మనసుకు దగ్గరగా ఉంటాడు అంటారు. ఒక్కోసారి కుటుంబసభ్యులతో కూడా చెప్పుకోలేని సమస్యలను ఆత్మీయ స్నేహితులతో నిర్మొహమాటంగా చర్చించుకోవడం స్నేహితుల మధ్య జరిగే అతి సాధారణ ప్రక్రియ. కమ్మనైన పదం స్నేహం..!హొస్రుష్టిలో అమ్మ తర్వాత కమ్మనైన పదం స్నేహం..!హొఇక అప్పటినుంచి ఈ ఫ్రెండ్‌షిప్ డే అలా అలా వ్యాపిస్తూ విశ్వవ్యాప్తమయ్యింది. స్నేహం అనేది ఇద్దరు పరిచయస్తుల మధ్య మాత్రమే ఉండే బంధం కాదు. కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు.... ప్రతీ వ్యక్తిలో ఉండాల్సిన ముఖ్యమైన భావన. స్నేహం అనేది ఉన్నప్పుడు కుటుంబ సభ్యుల మధ్య పొరపచ్చాలు తగ్గి ఒకరినొకరు అర్థం చేసుకుని మసులుకునే అవకాశాలు మెండుగా ఉంటాయి. దీనివలన సమస్యలు తీవ్ర రూపం దాల్చకముందే పరిష్కారమవుతాయి. స్నేహంగా ఉన్నప్పుడు అనుమానం, కోపం, ద్వేషం కూడా దరిదాపులకు రావడానికి జంకుతాయి. కాని ఒక్కోసారి స్నేహం కూడా దుర్వినియోగం అయ్యే అవకాశాలు చాలా ఉంటాయి. అందరినీ స్నేహితులని నమ్మి మోసపోవడం కంటే ముందే జాగ్రత్త పడడం మంచిది.....నకిలిగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి..హొస్నేహాన్ని అడ్డం పెట్టుకుని మోసం చేసే నకిలిగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి..హొప్రతీదానికి మంచి చెడు ఉన్నట్టే స్నేహం విషయంలోనూ ముందు జాగ్రత్త, నమ్మకం చాలా ముఖ్యం.. యువతీ, యువకులే కాక అరమరికలు లేని స్నేహానికి గుర్తుగా ప్రాథమిక పాఠశాలల్లో చదివే విద్యార్థులు సైతం ఎంతో ఉత్సాహంగా ఈ రోజును జరుపుకుంటారు. ఈ రోజుల్లో "అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం" యువత మధ్య పెద్ద క్రేజ్‌గా మారింది. తమ స్నేహితులను కలవడానికి ఎంతో ఉత్సాహం చూపిస్తారు. స్నేహితుల ఇళ్లకు వెళ్లి ఫ్రెండ్‌షిప్ బ్యాండ్‌లు కడుతుంటారు. ఇలాగే స్నేహంలోని సరిగమలను ఆస్వాదిస్తూ.. చిన్నా, పెద్దా బేధం లేకుండా... ఈ స్నేహ మధురిమలను కలకాలం నిలుపుకోవాలని మనసారా కోరుకుందాం...!!

**- కె.గోవింద్ రావు,**
**పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జ్**

## ఎస్సీ వర్గీకరణ కేసు సుప్రీంలో అనుమతి

**సుప్రీం మాజీ సిజెఐ జస్టిస్ ఎన్వి రమణ చొరవ**
**కృతజ్ఞతలు తెలిపిన మందకృష్ణ మాదిగ**

**న్యూఢిల్లీ,ఆగస్ట్3(పీపుల్స్ మోటివేషన్) :**

మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణతో ఎమ్మార్పీఎస్ చీఫ్ మందకృష్ణ మాదిగ శనివారం భేటీ అయ్యారు. ఎన్వీ రమణ సీజేఐగా ఉన్నప్పుడు సుప్రీంలో ఎస్సీ వర్గీకరణ కేసు విచారణ జరిగింది. పంజాబ్ ప్రభుత్వం దాఖలు చేసిన కేసును విచారణకు అనుమతించి సీజేఐగా ఐదుగురు సభ్యుల ధర్మాసనానికి ఎన్వీ రమణ పంపించారు. ఎస్సీ వర్గీకరణ కేసును సుప్రీంకోర్టులో అనుమతించినందుకు మాజీ సీజేఐను కలిసి మందకృష్ణ మాదిగ కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమించిన మంద కృష్ణ మాదిగ బృందాన్ని ఈ సందర్భంగా మాజీ సీజేఐ ఎన్వీ రమణ అభినందించారు. కాగా... ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణపై ఆగస్టు 1న సుప్రీం కోర్టు కీలక తీర్పును వెలువరించింది. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణను రాష్ట్రాలు చేయొచ్చని తెలిపింది. విద్యాసంస్థల్లో ప్రవేశాలు,ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ,ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్లను ఉప వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని ఉన్నత న్యాయస్థానం స్పష్టంచేసింది. 2004లో ఐదుగురు సభ్యులు ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా రాజ్యాంగ ధర్మాసనం కొట్టివేసింది. 6:1తో సీజేఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పును వెలువరించారు. సుప్రీం తీర్పుపై స్పందించిన మందకృష్ణ మాదిగ ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. గతంలో చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్నప్పుడు చేసిన ఎస్సీ వర్గీకరణపై ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఇప్పుడు అది ఏపీలో అమలు అవుతుందన్నారు. చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ అమలు జరుగుతుందన్న నమ్మకం తమకు ఉందని తెలిపారు. నాటి సందర్భంలో సీఎంగా ఎస్సీ వర్గీకరణను చంద్రబాబు నాయుడు అమలు చేశారని గుర్తుచేశారు. సుప్రీంకోర్టు న్యాయం వైపు తీర్పు చెప్పిందని.. ధర్మమే గెలిచిందన్నారు. అధర్మం తాత్కాలికంగా గెలిచినా ఎప్పటికైనా ధర్మమే గెలుస్తుందని ఆనాడు కన్నీళ్లతో ఇక్కడి నుంచి వెళ్లిపోయామని అన్నారు. ఈ విజయం కోసం 30 ఏళ్లు తపనతో కూడిన పోరాటం చేసామన్నారు. ఈ 30 ఏళ్ల పోరాటంలో అమరులయిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి బిడ్డలకు ఈ విజయం అంకితం చేస్తున్నామన్నారు. ఉద్యమాన్ని దెబ్బతీసే కుట్రలు జరిగాయని.. కొంతమంది వెన్నుపోటు పొడిచారన్నారు. సమాజం యావత్తు మాదిగల వైపు నిలబడిందన్నారు. ఎన్నో రాజకీయ పార్టీలు, వ్యక్తులు తమ వైపు నిలబడ్డారన్నారు. న్యాయాన్ని, ధర్మాన్ని బతికించడం కోసం తమ వైపు నిలబడ్డ అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. సమాజంలో పెద్దలు, మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు.అణగారిన వర్గాల వైపు, పేద వర్గాలవైపు న్యాయం నిలబడిందన్నారు. ప్రధాన న్యాయమూర్తులతో పాటు, ఇతర న్యాయమూర్తులకు కృతజ్ఞతలు తెలిపారు. తమకు అండగా నిలబడ్డ ప్రధాని మోడీ, అమిత్ షా, భుజాన వేసుకుని తమవైపు ఉన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిలకు ధన్యవాదాలు చెప్పారు. సుప్రీంకోర్టు తాజా తీర్పును తెలుగు రాష్ట్రాల్లో విద్యా, ఉద్యోగ నియామకాల్లో అమలు చేయాలన్నారు. ప్రభుత్వాల దగ్గర ఎస్సీ, ఎస్టీ జనాభా లెక్కలు ఉన్నాయి కాబట్టి ప్రస్తుతం ఉన్న ఉద్యోగ నియామకాల్లో కూడా అమలు చెయ్యాలని కోరారు. వర్గీకరణకు సంబంధించిన జీవోలు వచ్చిన తర్వాతే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని... ఉద్యోగ నోటిఫికేషన్లు సరిచేసుకోవాల్సిన అవసరం ఉందని.. రీ-నోటిఫికేషన్లు ఇవ్వాలని మందకృష్ణ మాదిగ కోరారు.

## 250 కోట్లతో రాజమండ్రిస్టేషన్ అభివృద్ధి

**ఎంపి పురంధేశ్వరి వెల్లడి**



**రాజమహేంద్రవరం,ఆగస్ట్3(పీపుల్స్ మోటివేషన్):**

రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌ను రూ.250 కోట్లతో ప్రపంచస్థాయి రైల్వేస్టేషన్‌గా అభివృద్ధి చేస్తామని భాజపా ఎంపీ పురందేశ్వరి తెలిపారు. ఎమ్మెల్యేలు బుచ్చయ్య చౌదరి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, పలువురు భాజపా నేతలతో కలిసి ఆమె రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్‌ను సందర్శించారు. పుష్కరాలు జరిగే 2027లోగా పనులు పూర్తి చేస్తామన్నారు. స్టేషన్ సమస్యలపై రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారని పురందేశ్వరి తెలిపారు. కొవ్వూరు, అనపర్తిలో మరికొన్ని రైళ్లు ఆపాలని కోరినట్లు చెప్పారు. రాజమహేంద్రవరం స్టేషన్ తూర్పువైపున కూడా అభివృద్ధి చేస్తామని డీఆర్ఎం పాటిల్ తెలిపారు. రోడ్ కమ్ రైలు వంతెనపై భారీ వాహనాలు నిషేధించాలని కోరామన్నారు.

## తల్లిదండ్రులను కోల్పోయిన బాలికకు అండ

**మిద్దె కూలి కుటుంబం మృతి చెందిన ఘటనపై బాబు దిగ్భ్రాంతి**
**బాలిక పేరున పదిలక్షలు..నానమ్మ పేరున 2 లక్షల డిపాజిట్**
**తగిన సహాయం అందించాలని కలెక్టర్‌కు సిఎం ఆదేశాలు**

**అమరావతి,ఆగస్ట్3(పీపుల్స్ మోటివేషన్) :**

నంద్యాల జిల్లాలో మిద్దె కూలి ఓ కుటుంబంలో నలుగురు మృతి చెందిన ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు. చాగలమర్రి మండలం చిన్నవంగలి గ్రామంలో అర్ధరాత్రి మట్టి మిద్దె కూలి ఒకే కుటుంబంలో నలుగురు చనిపోవడంపై చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందన్నారు. అంతా నిద్రిస్తున్న సమయంలో కుటుంబంపై అర్ధరాత్రి మట్టి మిద్దె కూలింది. ఈ ఘటనలో తల్లపురెడ్డి గురుశేఖర్ తో పాటు ఆయన భార్య, ఇద్దరు పిల్లలు మృతిచెందారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నానిపోయి మట్టి మిద్దె కూలిపోయింది. ఇంట్లో నిద్రిస్తున్న గురుశేఖర్‌తో పాటు అతడి భార్య దస్తగిరమ్మ, కుమార్తెలు గురులక్ష్మి, పవిత్ర సైతం ప్రాణాలు కోల్పోయారు. రెండో కుమార్తె తల్లపురెడ్డి గురు ప్రసన్న(15) ప్రస్తుతం ప్రొద్దుటూరులో పదో తరగతి చదువుకుంటోంది. అయితే రాత్రికి రాత్రి తల్లిదండ్రులు సహా తోబుట్టువులు మొత్తం నలుగురు చనిపోవడంతో ప్రసన్న అనాథగా మారింది. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమాచారం తెలుసుకుని, బాధిత బాలిక ప్రసన్నకు అండగా ఉంటామన్నారు. ఏపీ ప్రభుత్వం తరుపున రూ.10 లక్షల సాయం ప్రకటించారు. బాలిక ప్రస్తుతం తన నాయనమ్మ తల్లపురెడ్డి నాగమ్మ సంరక్షణలో ఉంది. ఈ విషయాన్ని అధికారులు సీఎం చంద్రబాబుకు వివరించారు. దాంతో విద్యార్థిని ప్రసన్న పేరుతో రూ.10 లక్షలు డిపాజిట్ చేశారు. వృద్ధురాలు నాగమ్మకు సైతం రూ.2 లక్ష సాయం అందించాలని సీఎం చంద్రబాబు అధికారులను అదేశించారు. జిల్లా అధికారులు కుటుంబాన్ని కోల్పోయిన బాలిక ప్రసన్నను కలిసి ధైర్యం చెప్పాలని ఆయన సూచించారు. తల్లిదండ్రులను, తోబుట్టువులను కోల్పోయిన ప్రసన్నకు అండగా నిలవాలని నంద్యాల జిల్లా కలెక్టర్ ను సీఎం చంద్రబాబు ఆదేశించారు. మరోవైపు పార్టీ పరంగా సైతం ప్రసన్నకు అండగా నిలుస్తామని అన్నారు. బాలిక సంరక్షణ, ఉన్నత చదువుల విషయంలో టీడీపీ కూడా అండగా ఉంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు.

## అక్రమంగా బిఆర్ఎస్ కార్యాలయ నిర్మాణం

**త్వరగా కూల్చేయాలన్న మంత్రికోమటిరెడ్డి**

**నల్లగొండ,ఆగస్ట్3(పీపుల్స్ మోటివేషన్):**

జిల్లా కేంద్రంలో అనుమతి లేకుండా నిర్మించిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని వెంటనే కూల్చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రానికి వచ్చిన మంత్రి కోమటిరెడ్డి.. మున్సిపల్ కౌన్సిల్ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం కమిషనర్, అడిషనల్ కలెక్టర్‌ను పిలిచి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కూల్చేయాలని ఆదేశాలు జారీ చేశారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్‌కు ఇవాళ వ్యక్తిగతంగా నోటీసులు అందజేసి, తాను అమెరికా వెళ్లి వచ్చే లోగా అంటే ఈ నెల 11వ తేదీలోగా పార్టీ ఆఫీసును కూల్చేయాలని కమిషనర్‌ను ఆదేశించారు. లేదంటే కమిషనర్‌పై కేసు పెట్టి ఎందుకు కూల్చడం లేదో విచారించి జైలుకు పంపించాలని అడిషనల్ కలెక్టర్‌ను ఆదేశించారు. కమిషనర్ ఈ విషయంలో స్పందించకపోతే దగ్గరుండి బీఆర్ఎస్ ఆఫీసు కూల్చే విధంగా బాధ్యత తీసుకోవాలని మున్సిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిని మంత్రి సూచించారు. ప్రభుత్వ భూమిని అక్రమంగా అక్రమించుకున్నారని మంత్రి ఆరోపించారు. బీఆర్ఎస్ ఆఫీసు రేకులను విప్పి పార్టీ అధ్యక్షుడి ఇంటి దగ్గర పెట్టేసి వెంటనే కూల్చేయాలని అధికారులను ఆదేశించారు. అక్కడ సమీప కాలనీలకు మంచినీటి సరఫరా నిమిత్తం 20 లక్షల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి నివేదిక సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను సూచించారు. అదేవిధంగా స్త్రీ నిధి భవనం సైతం అక్కడ నిర్మించి పూర్తిస్థాయిలో ప్రభుత్వ కార్యాలయాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ను ఆదేశించారు.

## ఎస్సీ వర్గీకరణ తీర్పు చారిత్రాత్మకం

**మాదిగజాతి ఎవరికీ వ్యతిరేకం కాదన్న మంత్రి దామోదర**

**హైదరాబాద్,ఆగస్ట్3(పీపుల్స్ మోటివేషన్):**

ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు చరిత్రాత్మకమని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. తీర్పును ప్రభుత్వం భవిష్యత్తులో అమలు చేస్తుందని.. సీఎం రేవంత్ రెడ్డి శాసన సభలో ఒక స్టేట్మెంట్ ఇచ్చారని గుర్తుచేశారు. తమ ప్రభుత్వం ఏర్పాటు అనంతరం సీఎం తనను పిలిచి కమిటీ వేసి, మాదిగ జాతికోసం ముందుకు వెళ్లాలని సూచించారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఈ అంశంలో వాదనలు వినిపించడంలో భాగమైందని చెప్పారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. మాదిగ జాతి ఎవరికి వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. తాము సమానత్వం కోసం పోరాటం చేస్తున్నామని ఉద్ఘాటించారు. జాతినే అంటారని తనమంటే దుర్మార్గమని తీవ్రంగా వ్యతిరేకిస్తాం, ఖండిస్తామని అన్నారు. న్యాయ నిపునులతో కమిటీ వేసి నివేదికను సీఎం రేవంత్‌రెడ్డికు సమర్పిస్తామని వివరించారు. ఈ విషయంపై ఎలా ముందుకు వెళ్లాలో నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. రాబోయే రోజుల్లో మాదిగ సమ్మేళనం నిర్వహించి.. సీఎం రేవంత్‌రెడ్డికి సన్మానం చేస్తామని మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation



## తల్లిపాలే పిల్లలకు శ్రేయస్కరం

**ఆదిలాబాద్,ఆగస్ట్3(పీపుల్స్ మోటివేషన్):**

పిల్లలకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమని రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని తల్లిపాలతో కలిగే ప్రయోజనాలపై రిమ్స్ వైద్య, నర్సింగ్ సిబ్బందితో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. తల్లిపాలు ముద్దు.. డబ్బా పాలు వద్దు అంటూ నినాదాలు చేశారు. బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు తల్లిపాలను పట్టించాలని సూచించారు. తల్లిపాలతో తల్లీ బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అనంతరావు, తిరుమలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 317 జీవోపై కేబినెట్ సబ్ కమిటీ భేటీ

**హైదరాబాద్,ఆగస్ట్3(పీపుల్స్ మోటివేషన్):**

317 జీవోపై కేబినెట్ సబ్ కమిటీ సచివాలయంలో మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షతన సమావేశమైంది. కమిటీ సభ్యుడు, మంత్రి శ్రీధర్‌బాబు సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో 317 జీవోపై స్థానికతకు సంబంధించి రెండు రకాల ప్రతిపాదనలను సాధారణ పరిపాలన శాఖ కేబినెట్ సబ్ కమిటీ ముందు ప్రతిపాదించింది. ఈ అంశాలను సాధారణ పరిపాలనశాఖ ముఖ్య కార్యదర్శి రాష్ట్ర అడ్వకేట్ జనరల్‌తో సంప్రదించి తుది నివేదికను సబ్ కమిటీకి సమర్పించాలని ఆదేశించింది. అలాగే, జీవో46కు సంబంధించిన అంశాలపై న్యాయ నిపుణులతో చర్చించింది. సబ్ కమిటీ సమావేశంలో రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి మహేశ్ దత్ ఎక్కా, రిటైర్డ్ ఐఏఎస్‌లు శివశంకర్, బుసాని వెంకటేశ్వరరావు, సబ్ కమిటీ కన్‌స్టలెంట్, జాయింట్ సెక్రెటరీ సర్వీసెస్ జి సునీత దేవి, సహాయ కార్యదర్శి మల్లికార్జున్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మూడు నెలల్లోగా ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియ పూర్తి

**నిబంధనలకు లోబడి దరఖాస్తుల క్రమబద్ధీకరణ**
**నాలుగేళ్లేగా దరఖాస్తుదారులు ఎదురుచూపులు**
**కలెక్టర్లను ఆదేశించిన రెవెన్యూమంత్రి పొంగులేటి**

**జయశంకర్ భూపాలపల్లి,ఆగస్ట్3(పీపుల్స్ మోటివేషన్) :**

తెలంగాణ రాష్ట్రంలో నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్‌ఆర్‌ఎస్) పక్రియను 3 నెలల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. శనివారం భూపాలపల్లి పర్యటనలో ఉన్న మంత్రి శ్రీనివాస్‌రెడ్డి అక్కడి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నిబంధనలకు లోబడి ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను క్రమబద్ధీకరించాలని సూచించిన మంత్రి.. ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సి ఉందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 2020 ఆగస్టు 31 నుంచి అక్టోబర్ 31 వరకు ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను తీసుకుంది. అప్పట్లో 25.70లక్షలు రాగా అందులో హెచ్‌ఎండీఏ పరిధిలో 3.58లక్షలు, జీహెచ్‌ఎంసీ పరిధిలో 1.06 లక్షలు, మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలో 13.69 లక్షలు, గ్రామ పంచాయతీల్లో 6లక్షలు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటి పరిధిలో 1.35లక్షలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దరఖాస్తుదారులు నాలుగేళ్లేగా ఎదురు చూస్తున్నారని, వీటి పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. నిబంధనలను దృష్టిలో ఉంచుకుని భూముల క్రమబద్ధీకరణలో అక్రమాలకు తావులేకుండా ఎల్‌ఆర్‌ఎస్ పక్రియను మూడు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రభుత్వంపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారన్న మంత్రి.. దళారుల ప్రమేయం లేకుండా సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. లక్షలాది కుటుంబాలకు లబ్ది చేకూర్చే ఎల్‌ఆర్‌ఎస్‌ను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్‌లను ఆదేశించారు. నిబంధనల ప్రకారం మాత్రమే భూముల క్రమబద్ధీకరణ జరగాలని, ఎలాంటి అక్రమాలకు తావులేకుండా ఈ పక్రియను మూడు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. తమ ప్రభుత్వం మీద ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, మధ్య దళారుల ప్రమేయం లేకుండా సాధారణ ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పక్రియలో ముఖ్యంగా ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు. ఇందుకోసం, జిల్లాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకోవాలని, సిబ్బంది కొరత ఉంటే ఇతర శాఖల నుంచి డిప్యూటేషన్‌పై తీసుకోవాలని, ప్రతిపాదనలు పంపిస్తే రెవెన్యూ శాఖ నుంచి సిబ్బందిని సర్దుబాటు చేస్తామని తెలిపారు. ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిశీలనకు రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులతో కూడిన మల్టీ డిసిప్లినరీ బృందాలను ఏర్పాటుచేయాలని ఆదేశించారు. క్రమబద్ధీకరణ దరఖాస్తులపై జారీచేసిన నోటీసులకు సంబంధించిన సమస్యలను నివృత్తి చేసేందుకు అన్ని జిల్లా కలెక్టరేట్‌లు, స్థానిక సంస్థల కార్యాలయాల్లో సహాయ కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ, మున్సిపాలిటీ లు మినహా మిగిలిన ప్రాంతాల దరఖాస్తులను జిల్లా కలెక్టర్లు పర్యవేక్షిస్తారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిష్కార పక్రియలో భాగస్వాములయ్యే అన్ని స్థాయిల సిబ్బంది, అధికారులకు తక్షణమే శిక్షణ చేపట్టాలని అన్నారు. ఎల్‌ఆర్‌ఎస్ విధివిధానాలను విడుదల చేసిన నేపథ్యంలో అమలుకు అవసరమైన కార్యాచరణను వెంటనే చేపట్టాలని, జిల్లా కలెక్టర్‌లు ఈ పక్రియను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. హెచ్‌ఎండీఏ పరిధిలో ఉన్న ఏడు జిల్లాల్లో అత్యంత విలువైన భూములు ఉన్నాయని ఈ జిల్లాల్లో లే అవుట్ల క్రమబద్ధీకరణ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తమ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాష్ట్రంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రణాళికాబద్ధమైన స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహిస్తుందని తెలిపారు. వారి ఆస్తులకు చట్టపరమైన గుర్తింపుతో సహా ఆమోదించిన లే అవుట్ల ద్వారా అభివృద్ధిని ప్రోత్సహిస్తుందని చెప్పారు. ఆమోదించిన లేఅవుట్ యజమానులు, ఇంటి నిర్మాణాలకు భవన నిర్మాణ అనుమతులు పొందేందుకు, బ్యాంకు రుణాలు పొందేందుకు, కొనుగోలు చేయడానికి, విక్రయించడానికి సహాయపడుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# పేదల సంక్షేమం లక్ష్యంగా కాంగ్రెస్ పాలన

**రైతులను రాజులను చేయాలన్నదే సంకల్పం**
**రుణమాఫీ, రైతుభరోసాతో వారికి అండగా నిలిచాం**
**ఇందిరమ్మ ఇళ్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తాం**
**కాంగ్రెస్ పాలనను చూసి తట్టుకోలేక పోతున్న బిఆర్‌ఎస్**
**కాళేశ్వరం కుంగినా కించిత్ పశ్చాత్తాపం లేని నేతలు**
**భూపాలపల్లి జిల్లాలో ఎకరాకు కూడా నీరివ్వని నేతలు**
**భూపాలపల్లి జిల్లాలో ఇండస్ట్రియల్ పార్క్‌కు మంత్రుల శంకుస్థాపన**

**జయశంకర్ భూపాలపల్లి,ఆగస్ట్3(పీపుల్స్ మోటివేషన్) :**



పేదోడి ఆలోచనకు అనుగుణంగా గాంధీనగర్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రజల దీవెనలతో రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం తమ ప్రభుత్వానికి రెండు రెండు కళ్లు, జోడెడ్ల లాగా సాగుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పిన మాట ప్రకారం రైతు రుణమాఫీ, రైతు భరోసా, పంటకు ఇన్స్‌రెన్సు, విత్తనాలకు సబ్సిడీ ఇస్తూ రైతులను రాజులుగా చేస్తున్నామని వెల్లడించారు. శనివారం నాడు భూపాలపల్లి జిల్లాలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, సీతక్క పర్యటించారు. గాంధీనగర్ ఇండస్ట్రియల్ పార్క్‌కు శంకుస్థాపన చేశారు. వనమహోత్సవం కార్యక్రమంలో మంత్రులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యేలు కోరిన విధంగా భూములు సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇస్తామని తెలిపారు. ఈ నెల చివరి వరకు 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను యుద్ధ ప్రాతిపదికన ప్రతి గ్రామానికి ఇస్తామని ఉద్ఘాటించారు. కేసీఆర్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇస్తామని ఇదిగో అదిగో అని మాయ మాటలు చెప్పి పదేళ్లలో కేవలం 1.50 లక్షల ఇళ్లను మాత్రమే కట్టిందని.. కానీ తమ ప్రభుత్వం మొదటి విడతలోనే 4.50 లక్షల ఇళ్లు కట్టిస్తుందని అన్నారు. కేంద్ర బ్జడెట్‌లో తెలంగాణ పేరు ఎత్తలేదని, రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరణి వల్లే బీఆర్‌ఎస్ కొంప మునిగిందన్నారు. ధరణితో అనేక కుటుంబాలు రోడ్డున పడ్డా.. ఇంకా బీఆర్‌ఎస్ నేతలకు సిగ్గు రాలేదని విమర్శించారు. అసెంబ్లీలో నిస్సిగ్గుగా ఇంకా ధరణిని సమర్థించు కుంటున్నారని విమర్శించారు. రైతును రాజు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడుతుందన్నారు. ప్రభుత్వ భూముల్లో సాగుచేసే వారి వివరాలు సేకరించాలని కలెక్టర్‌కు మంత్రి ఆదేశించారు. త్వరలోనే సాగుచేసే అర్హులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తామన్నారు. రానున్న నెల రోజుల్లో 4.5 లక్షల ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్క పథకాన్ని మీ గుమ్మానికి చేరుస్తామని చెప్పారు. భూపాలపల్లికి ఇండస్ట్రియల్ పార్క్ రావడం సంతోషకరమని మంత్రి సీతక్క తెలిపారు. ఉద్యోగాల వేటలో చాలా మంది ప్రజలు ఉపాధి కోసం పట్టణాలకు వెళ్తున్నారని చెప్పారు. మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో మారుమూల ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు. వీటి వల్ల భూపాలపల్లి యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని వెల్లడించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ధరణిని తీసుకువచ్చి ఎందరినో ఇబ్బందులు పెట్టారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమాతను తెచ్చి విజయవంతంగా ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. జాబ్ క్యాలెండర్ తెచ్చామని చెప్పారు. స్కిల్ ఇండియా ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని అన్నారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రుణమాఫీ జరిగిందని గుర్తుచేశారు. ఇప్పుడు రేవంత్‌డ్డి నాయకత్వంలో ఓకేసారి రూ. 2లక్షల రుణమాఫీ చేశామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.కాంగ్రెస్ పాలనను చూడలేకే బీఆర్‌ఎస్ నేతలు ధర్నాలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మరుసటి రోజు నుండే బీఆర్‌ఎస్ నేతలు అక్కసు వెళ్లగక్కుతున్నారని విమర్శించారు. రుణమాఫీ చేస్తుంటే కూడా జీర్ణించుకోలేక పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం బద్నాం చేయడమే లక్ష్యం గా పెట్టుకున్నారని చెప్పారు. బీఆర్‌ఎస్ నేతలు 7 లక్షల కోట్లు అప్పులు చేసి బయటపడ్డారని తెలిపారు. 10 ఏళ్లలో ఉద్యోగాలు ఇవ్వనీ బీఆర్‌ఎస్ ఇప్పుడు కొలువు కోసం కొట్లాడం సిగ్గుచేటన్నారు. ఉద్యోగాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టిన నాయకులే ఇప్పుడు ధర్నాలు చేయడం విడ్డూరమన్నారు.జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తే తట్టుకోలేక విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. ధరణి వల్ల సామాన్యులు, పేద రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ధరణిని భూమాతగా మారుస్తామంటే అడ్డుతగులుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూపాలపల్లి జిల్లా ప్రజలకు ఈరోజు చాలా శుభపరిణామం అని అన్నారు. వర్షాలతో దెబ్బతిన్న రహదారుల నిర్మాణానికి 97 కోట్లు మంజూరు చేశామన్నారు..త్వరలోనే ములుగులో స్థల సేకరణ చేసి ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తామన్నారు. ఉద్యోగాలు కూడా పల్లెలలో ఎలా క్రియేట్ చెయ్యాగలమో మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో చేస్తామన్నారు. ప్రభుత్వ బాధ్యతలు విస్మరించకుండా అభివృద్ధి చేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. భూపాలపల్లి జిల్లాలో నీటి వనరులు, ఖనిజ సంపద ఉందని చెప్పారు. అశాస్త్రీయ బద్ధంగా మేడిగడ్డ బ్యారేజి కడితే కుంగిపోవడం ప్రజలంతా చూశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏదో కుట్ర చేసిందని బీఆర్‌ఎస్ నేతలు మాట్లాడటం సరికాదని చెప్పారు. అధికారు లను ప్రజల వద్దకు తీసుకెళ్లడం కోసం ప్రభుత్వం ముందుకు సాగుతుందని వివరించారు.అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ఏర్పాటు చేశామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మంత్రి సీతక్క, సీఎం రేవంత్ రెడ్డి మహిళలను లక్షాధికారులను చేస్తామంటే ప్రతిపక్షాలు విమర్శలు చేశాయని మండిపడ్డారు. ఈ రోజు కోటి మందిని స్వశక్తి మహిళా గ్రూపు సభ్యులుగా చేర్చి మహిళలను లక్షాధికారులు చేయడానికి ప్రణాళికలు రూపొందించామని అన్నారు. ఎమ్మెల్యేలు ఇక్కడ పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి ఎంతో కష్టపడ్డారని అన్నారు. 200 పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. మొట్టమొదటి పరిశ్రమకు శంకుస్థాపన చేస్తామని చెప్పారు. ఐటీ రంగ ఉద్యోగులు కూడా జిల్లాల్లో సాఫ్ట్‌వేర్ కంపెనీలు కావాలని కోరుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. కాళేశ్వరం నిర్మించి భూపాలపల్లికి ఎకరాకు కూడ ఆనీరందించలేక పోయారని అన్నారు. ఈ జిల్లాలో ప్రాజెక్టులు ఉన్నా పనికిరాకుండా, ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగ్ పడకుండా ఉన్నాయని అన్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యం ఉంటుందా అని అన్నారు. పదేళ్ల పాటు చేయాల్సిన అరచకాలన్నీచేసి ఇప్పుడు కాంగ్రెస్ మంచి పనులు చేస్తుంటే విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.

## అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి

**అమరావతికి రూ.15వేల కోట్లు కేంద్ర సాయం**
**ఇది చంద్రబాబు మార్క్ పాలన: కేశినేని చిన్ని**

**విజయవాడ,ఆగస్ట్3(పీపుల్స్ మోటివేషన్):**

కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, సంక్షేమం కోసం కృషిచేస్తుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) వ్యాఖ్యానించారు. కేవలం 40 రోజుల్లోనే అమరావతి నిర్మాణానికి రూ.15వేల కోట్లు కేంద్రం అందించిందని.. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు మార్క్ అని ఉద్ఘాటించారు. మహానాడు రోడ్డు నుంచి నిడమనూరు వరకు ఫ్లై ఓవర్, ఈస్ట్ బైపాస్‌కు కేంద్ర ప్రభుత్వం ఆమోదించిందని తెలిపారు. మహానాడు రోడ్డు నుంచి నిడమానూరు వరకు ఆరు లైన్ల ÷÷–ల ఓవర్‌కు కేంద్రం అనుమతి ఇచ్చిందని వివరించారు. ఫ్లై ఓవర్ నిర్మాణానికి ఫిబ్రవరిలో పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. రూ.2500 కోట్ల తో తూర్పు బైపాస్‌కు కూడా త్వరలో పరిపాలనా అనుమతులు రాబోతున్నాయని స్పష్టం చేశారు. వీటి నిర్మాణాల కోసం పరిపాలన అనుమతులు కేంద్రం మంజూరు చేసిందని గుర్తుచేశారు. త్వరలోనే తూర్పు బైపాస్ డీపీఆర్‌ను జాతీయ రహదారి అధికారులు సిద్ధం చేస్తున్నారని వివరించారు. మూడేళ్ల కాలపరిమితిలో ఈస్ట్ బైపాస్ పూర్తి చేస్తామని అన్నారు. మహానాడు, నిడమనూరు మధ్య ఆరు వరుసల ÷÷–ల ఓవర్ నిర్మాణానికి పరిపాలన అనుమతులు కేంద్రం మంజూరు చేసిందని తెలిపారు. డీపీఆర్ కూడా ఇప్పటికే సిద్ధం చేశారన్నారు. ఇది రెండేళ్ల కాలపరిమితిలో పూర్తి చేస్తామని వివరించారు. నగర ప్రజలు ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అమృత్ పథకం కింద విజయవాడ రైల్వేస్టేషన్ పరిగణించారని చెప్పారు. నిధులు త్వరలోనే విడుదల అవుతాయని తెలిపారు. రేడియల్ రోడ్లను కూడా నిర్మించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. అమరావతికి రైల్వే లైన్ రావడం సంతోషకరమని కేశినేని చిన్ని పేర్కొన్నారు.

## దేశవ్యాప్తంగా 2కోట్ల ఇళ్ల నిర్మాణం

**గుంటూరు,ఆగస్ట్3(పీపుల్స్ మోటివేషన్):**

దేశవ్యాప్తంగా 2 కోట్ల ఇళ్ల నిర్మాణానికి కేంద్రం అనుమతిచ్చిందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. గత ప్రభుత్వ తీరు వల్లే ఇళ్ల నిర్మాణాల్లో రాష్ట్రం వెనకబడిందని అన్నారు. గుంటూరులో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర నిధులను వినియోగించుకుంటే ఇప్పటికే 5, 6 లక్షల ఇళ్లు కట్టించి ఉండొచ్చన్నారు. ఉపాధి హామీకి సంబంధించి కేంద్రం పరిమితి లేకుండా నిధులు మంజూరు చేస్తోందని చెప్పారు. నరేగా నిధుల వినియోగంలోనూ గత ప్రభుత్వం విఫలమైందన్నారు. పూర్తి స్థాయిలో నిధులు వినియోగించుకొని జల్‌జీవన్ మిషన్ పూర్తి చేసుకోవాల్సిన అవసరముందని పెమ్మసాని అన్నారు.

## కేదార్‌నాథ్‌లో చిక్కుకున్న తెలుగువారు

**ఆహారం, నీరు దొరక్క అవస్థలు**
**సాయం కోసం కేంద్రమంత్రి బండికి వినతి**

**న్యూఢిల్లీ,ఆగస్ట్3(పీపుల్స్ మోటివేషన్) :**



ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నారు. కేదార్‌నాథ్ ప్రాంతంలో అయితే కుండపోతగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో కేదార్‌నాథ్‌కు వెళ్లిన అనేక మంది యాత్రికులు వర్షాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఎదురయ్యింది. అలాగే పలువురు తెలుగు యాత్రికులు కూడా కేదార్‌నాథ్ వద్ద వరదల్లో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. క్లౌడ్ బరస్ట్, భారీ వర్షాల కారణంగా నడక మార్గం దెబ్బతిన్నది. గౌరీకుండ్ – కేదార్‌నాథ్ మధ్య 13 చోట్ల మార్గం విధ్వంసమైంది. దీంతో పలువురు యాత్రికులు ఎక్కడికక్కడ చిక్కుకుపోయారు. దీంతో పోలీసులు, సహాయక బృందాలు యాత్రికులను హెలీకాప్టర్లతో తరలిస్తున్నారు. అయితే అక్కడి ప్రతికూల వాతావరణం సహాయ చర్యలకు విఘాతం కల్గిస్తున్నది. స్థానికులకే ప్రాధాన్యతనివ్వడంతో దూరప్రాంత యాత్రికులు అక్కడే నిలిచిపోయారు. దీంతో ఆహారం, నీరు అందక యాత్రికులు ఇబ్బందులు పడుతున్నారు. కాగా.. కేదార్‌నాథ్ స్వర్గ రోహిణి కాటేజిలో పలువురు తెలుగు యాత్రికులు సహాయం కోరుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు మెసేజ్ చేశారు. ఆహారం, నీరు దొరక్క ఇబ్బందులు పడుతున్నామని తమకు సహాయం అందించాల్సింది గా కేంద్రమంత్రిని తెలుగు యాత్రికులు కోరారు. వెంటనే స్పందించిన బండి సంజయ్.. ఉత్తరాఖండ్ అధికార యంత్రాంగంతో మాట్లాడారు. వారిని సురక్షితంగా బయటకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

ఆదివారం । ఆగస్టు । 4 । 2024



# దళితబంధు దారి మళ్లితే చర్యలు

**డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క హెచ్చరిక**

**ఖమ్మం,ఆగస్టు3(పీపుల్స్ మోటివేషన్):**

దళితబంధు దారి మళ్లితే ఊరుకునేది లేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క హెచ్చరించారు. చింతకానిలో దళిత బంధు అమలుపై డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వారం లోపల దారి మళ్లిన వాటిని తిరిగి లబ్ధిదారులకు అప్పగించాలన్నారు. దుర్వినియోగంలో లబ్ధిదారుని పాత్ర ఎంతో స్పెషల్ ఆఫీసర్లది కూడా అంతేనన్నారు. దళిత బంధు పథకంలో చింతకాని మండలం శాచ్యురేషన్ పద్ధతిలో ఎంపికైందని, మొదటి దశ విజయవంతంగా పూర్తి చేసిన వారికి రెండో విడుత నిధులు విడుదల చేస్తామని చెప్పారు. దళిత బంధు కింద మంజూరైనవి లబ్ధిదారుల వద్ద ఉన్నాయా? లేదా? అవి దారి మళ్లాయా..? అనేది అధికారులు గుర్తించాలన్నారు. ఇతరులకు అమ్మారా, బదిలీ చేశారా? అనేది తేల్చాలని సూచించారు. వాటన్నిటిని వారంలోగా గుర్తించి తిరిగి లబ్ధిదారులకు అందించేందుకు ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. దళిత బందు కింద మంజూరైన యూనిట్లను అమ్మడం, బదిలీ చేయడం నేరమని చెప్పారు. మేకలు, గొర్రెలు ఎందుకు చనిపోయాయని డిప్యూటీ సీఎం లబ్ధిదా రులను ప్రశ్నించారు. వాటికి బీమా ఇప్పించారా..? అని అడిగారు. బర్రెలు, ఆవులు ఏమయ్యాయి..? వాటిని ఎక్కడ అమ్ముకున్నారని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. సీబీలు, ట్రాలీలను ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ పనులలో ఉప యోగించాలని అధికారులకు సూచించారు. జేసీబీ యజమానులకు, కాంట్రాక్టర్లకు మధ్య అధికారులు అనుసంధాన కర్తలుగా వ్యవహరించాలన్నారు.



## అమెరికా పర్యటనకు సీఎం రేవంత్

**మంత్రి శ్రీధర్ బాబుతో పాటు అధికారుల బృందం**
**పదిరోజుల పాటు పలు దిగ్గజ కంపెనీలతో చర్చలు**

**హైదరాబాద్,ఆగస్టు3(పీపుల్స్ మోటివేషన్) :**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అమెరికా ప్రయాణం ప్రారంభం కానుంది. శనివారం రాత్రి ఆయన శంషాబాద్ విమానాశ్రయం నుంచి బయల్దేరి వెళతారు. మధ్యాహ్నానికి ఆయన అమెరికా చేరుకుంటారు. దాదాపు పదిరోజుల పాటు అమెరికా, దక్షిణ కొరియా దేశాల్లో జరిగే ఈ టూర్‌లో వివిధ పారిశ్రామికవేత్తలతో సమావేశమవుతారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ టూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డితోపాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కూడా ఉన్నారు. వేకువజామున 4.35 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కలిసి అధికారుల బృందంతో అమెరికా, దక్షిణ కొరియా టూర్‌కు వెళతారు. మధ్యాహ్నం మూడు గంటలకు ఈ బృందం న్యూయార్క్ చేరుకుంటుంది. ఆరోజు విశ్రాంతి తీసుకున్న తర్వాత నాల్గో తేదీ నుంచి అధికారిక కార్యక్రమాల్లో సీఎం బృందం పాల్గొంటుంది. నాల్గో తేదీన మొదట న్యూజెర్సీలో ఉన్న ప్రవాస తెలంగాణ ప్రజలతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అవుతారు. వీలున్నంత వరకు రాష్ట్రాభివృద్ధి కోసం ప్రయత్నాలు చేయాలని వారిని కోరనున్నారు. అనంతరం ఐదారు తేదీల్లో వాణిజ్య, వ్యాపార ప్రతినిధులతో న్యూయార్క్‌లో రేవంత్ టీం సమావేశం కానుంది. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించనుంది. ఆరో తేదీ పెప్సికో, హెచ్‌సీఏ ప్రతినిధులతో చర్చలు జరుపుతారు. న్యూయార్క్ నుంచి వాషింగ్టన్ చేరుకొని అక్కడ వరల్డ్ బ్యాంకు ప్రతినిధులతో భేటీ అవుతారు. ఏడో తేదీన డల్లస్‌లో బిజినెస్ సంస్థల ప్రతినిధులతో మరో భేటీ ఉంటుంది. అక్కడ గాంధీ స్మృతి కేంద్రాన్ని సందర్శిస్తారు. తర్వాత రోజు శాన్‌ఫ్రాన్సిస్కోలో యాపిల్ ఉత్పాదక బృందం, ట్రైనెట్ సీఈవో, ఇతర వ్యాపర సంస్థల ప్రతినిధులు, 9న గూగుల్, అమెజాన్ సంస్థ ప్రతినిధులతో సమావేశమవుతారు. ఆ రోజు సాయంత్రం తెలంంగాణ ఎన్ఆర్ఐలతో మాట్లాడనున్నారు. అక్కడి నుంచి సీఎం నేరుగా దక్షిణకొరియా చేరుకుంటారు. సియోల్‌లో 12,13 తేదీల్లో ఎల్బీ, శామ్‌సంగ్ సహా వివిధ వ్యాపార సంస్థల అధినేతలతో భేటీ అవుతారు. తెలంగాణలో పెట్టుబడులకు అవకాశం ఉన్న పరిస్థితులు వాళ్లకు వివరించనున్నారు. అనంతరం అక్కడ నుంచి బయల్దేరి హైదరాబాద్ చేరుకుంటారు. పద్నాలుగు రోజుల పాటు ముఖ్యమంత్రి అమెరికా, దక్షిణ కొరియా దేశాల పర్యటన చేయనున్నారు. ఆగస్టు 14 వరకూ సీఎం షెడ్యూల్ కొనసాగనుంది. సీఎం వెంట సీఎస్ శాంతి కుమారి, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబులు సైతం విదేశాలకు వెళ్లనున్నారు. ఆగస్టు 5 వ తేదీన మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అమెరికా వెళ్లనున్నారు. నేటి నుంచి 9 వ తేదీ వరకూ న్యూయార్క్, వాషింగ్టన్, డల్లాస్ , శాన్ ప్రాన్సిస్కో, నగరాల్లో పర్యటించనున్నారు. అమెరికాలో పలువురు వ్యాపార వేత్తలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకోనుంది. 5వ తేదీన న్యూయార్క్ కాగ్నిజెంట్ సీఈఓతో భేటీ కానున్నారు. 6న పెప్సికో, హెచ్‌సీఏ ఉన్నతాధికారులతో సమావేశంతో పాటు ఐటి సంస్థలతో భేటీ కానున్నారు. 7న చార్లెస్ స్కాబ్ హెడ్, మహాత్మా గాంధీ మెమోరియల్‌ను సందర్శించనున్నారు. 8వ తేదీన కాలిఫోర్నియాలో ట్రినెట్ సీఈఓ, ఆరమ్, ఆమ్ జెన్ సంస్థల ప్రతినిధులతో భేటీ కానున్నారు. 9న గూగుల్ సినియర్ ప్రతినిధులతో సమావేశం జరిగింది. 10న అమెరికా నుంచి బయలుదేరి 11న దక్షిణ కొరియాకు సీఎం బృందం వెళ్లనుంది. 12న సియోల్‌లో యూయూ పార్మ, కొరియన్ ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ ప్రతినిధులతో సమావేశం కానుంది. 13న హాన్ రివర్ ప్రాజెక్టుపై డిప్యూటీ మేయర్ జూ యంగ్ టాయ్‌తో భేటీ కానుంది. 14న హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం కానున్నారు. గడిచిన సారి విదేశాల పర్యటనతో నలభై వేల కోట్ల పెట్టుబడులను రేవంత్ తీసుకొచ్చారు. ఈ పది రోజుల పాటు పారిశ్రామిక దిగ్గజాలతో 52 సమావేశాల్లో పాల్గొననున్నారు. రూ.50 వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు ఉంటాయని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఐటీ, ఫార్మా, ఇతర పరిశ్రమల రంగంలో ఇప్పటికే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టిన పలు అంతర్జాతీయ సంస్థల ప్రధాన కార్యాలయాల్లో కంపెనీల అధిపతులతో సీఎం నేతృత్వంలోని బృందం సమావేశం కానుంది.

## ఏపీలో నారా లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం

**వైసీపీ నేతలు, కార్యకర్తలపై దాడులు**
**మాజీ మంత్రి పేర్ని నాని ఆరోపణ**

**విజయవాడ,ఆగస్టు3(పీపుల్స్ మోటివేషన్):**

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక వైసీపీ నేతలు, కార్యకర్తలపై, పార్టీకి ఓటు వేసిన వారిపై దాడులు జరుగుతున్నాయని మాజీ మంత్రి పేర్ని నాని ఆరోపించారు. వైసీపీ కార్యకర్తల అక్రమ అరెస్టులతో ఏపీలో నారా లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని విమర్శలు గుప్పించారు. గన్నవరం టీడీపీ ఆఫీసుపై గతంలో జరిగిన దాడి కేసులో రిమాండ్ లో వైసీపీ కార్యకర్తలను పేర్ని నాని, మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పరామర్శించారు. శనివారం నాడు గన్నవరం సబ్ జైల్ కు వెళ్లి రిమాండ్‌లో ఉన్న నలుగురు వైసీపీ కార్యకర్తలను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. గన్నవరం నియోజకవర్గంలో 2023 ఫిబ్రవరిలో వైసీపీ కార్యాలయం పైకి విజయవాడ నుంచి వచ్చిన కొందరు రెచ్చగొట్టేలా చేశారు. వారి చర్యలతో ఆత్మరక్షణ కోసం వైసీపీ కార్యకర్తలు చేసిన చర్యలపై పోలీసులు ఉద్దేశపూర్వకంగానే కేసులు నమోదు చేస్తున్నారని పేర్నినాని పేర్కొన్నారు. వైసీపీ కార్యకర్తలు, జగన్ సానుభూతిపరులన్న కారణంగానే వారిపై సంబంధం లేని విషయాలపై కేసులు నమోదు చేస్తున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అక్రమ ఇసుక, లే ఔట్ లపై దృష్టి పెట్టింది. పీలో అధికారం తమ చేతుల్లో ఉందన్న కారణంగా గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో నిందితులను 7 నుంచి 71 వరకు పెంచారు. ఈ కేసులో ఏ71గా గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పేరును పోలీసులు చేర్చారు. కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులతో అంతా భయభ్రాంతులకు గురవుతున్నారు. అయితే అక్రమ కేసుల్లో అరెస్టయిన వారిని పరామర్శించి ధైర్యం చెప్పాలని ఆదేశించారు. జగన్ ఆదేశాలతో నూజివీడులో ఉన్న 15 మందిని, అదే విధంగా గన్నవరం సబ్ జైల్ లో ఉన్న వైసీపీ కార్యకర్తలను పరామర్శించాం. ఏపీలో ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే అభివృద్ధి, సంపద సృష్టించేలా కనిపించడం లేదు. టీడీపీ కార్యకర్తల చేతిలో దాడులకు గురైన వారిని, అక్రమ కేసులు నమోదైన వైసీపీ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది. వైసీపీ జెండా మోసే కార్యకర్తలపై పోలీసులు అక్రమ కేసులు పెడుతున్నారు. టీడీపీ దౌర్జన్యాలను ధైర్యంగా ఎదుర్కోవాలని జగన్ సూచించారు. గన్నవరంలో వైసీపీ కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా నిలుస్తుంది. వల్లభనేని వంశీ తనను అరెస్ట్ చేయకుండా చూడాలని కోర్టులో ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అక్రమ కేసుల నుంచి బయటపడేందుకు, చట్టపరమైన హక్కులు వినియోగించుకుంటూ కోర్టును ఆశ్రయించారు. దీన్ని రాద్దాంతం చేయాల్సిన అవసరం లేదని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు.

## సాగర్‌కు పెరుగుతున్న వరదప్రవాహం

**నల్లగొండ,ఆగస్టు3(పీపుల్స్ మోటివేషన్):**



నాగార్జున సాగర్ జలాశయానికి భారీగా వరద కొనసాగుతున్నది. ప్రస్తుతం డ్యామ్‌కు ఇన్‌ఫ్లో 4.94 లక్షల క్యూసెక్కులుగా ఉన్నది. ప్రస్తుతం అవుట్ ఫ్లో 27,238 క్యూసెక్కులుగా ఉన్నది. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 563.60 అడుగులు ఉన్నది. డ్యామ్ నీటి నిల్వ సామర్థ్యం 312.50 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం నీటి నిల్వ 240.83 టీఎంసీలుగా ఉన్నది. సాగర్ కుడి కాలువకు 6,324 క్యూసెక్కులు.. ఎడమ కాలువకు 1418, ఎల్ఎల్‌బీసీ (ఏఆర్ఎంపీ)కి మరో 1800 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. మరో వైపు జూరాల ప్రియ దర్శిణి డ్యామ్‌కు సైతం వరద ప్రవాహం కొనసాగుతున్నది. జలాశయానికి 2.90లక్షల క్యూసెక్కుల వరద వస్తున్నది. ప్రస్తుతం జలాశయం నుంచి 2,66,192 వరదను దిగువకు వదులుతున్నారు. స్పిల్‌వే నుంచి 2,45,750 క్యూసెక్కులు, పవర్‌హౌస్ నుంచి 17,782 క్యూసెక్కులు విడుదలవుతున్నది. జలాశయం నీటిమట్టం 7.991 టీఎంసీలకు గాను ప్రస్తుతం 4.284 టీఎంసీల నిల్వ ఉన్నది.

## పాలేరు రిజర్వాయర్ నుంచి నీటి విడుదల

**ధరణి తప్పులను గుర్తించని బిఆర్ఎస్**
**మంత్రి పొంగులేటి విమర్శలు**







**ఖమ్మం,ఆగస్టు3(పీపుల్స్ మోటివేషన్):**

ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్ నుంచి నీటిని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విడుదల చేశారు. సొంత నియోజకవర్గమైన పాలేరు పాత కాలువకి నీటిని విడుదల చేయడం జరిగిందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఓడిపోవడానికి కారణం ధరణి అన్న సంగతి ఈరోజుకి కూడా వాళ్ళు తెలుసుకోకపోవడం దురదృష్టకరం అన్నారు. అప్పటి పీసీసీ ప్రెసిడెంట్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలోని మా ప్రభుత్వం రాగానే ధరణిని తీసుకెళ్లి బంగాళాఖాతంలో కలుపుతూమని ఆనాడే చెప్పామన్నారు. నిన్న అసెంబ్లీలో ఈనాటి ప్రతి పక్షమైన బీఆర్ఎస్ నాయకులు మా ధరణి వల్ల కోటి మంది ఆనందంగా ఉన్నారని వారి సొంత డబ్బా కొట్టుకున్నారు అంటూ మండిపడ్డారు. దేశంలో ఉన్న 18 రాష్ట్రాల్లో రెవెన్యూ చట్టాలని క్షుణ్ణంగా పరిశీలించి.. వాటిలో ఉన్న మంచిని తీసుకొని ఒక కొత్త చట్టాన్ని తీసుకు రాబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఆనాటి ప్రభుత్వం లాగా కాకుండా ప్రజా అభిప్రాయాలతో మంచి చట్టాన్ని తీసుకు రాబోతున్నామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. ఆ చట్టం యొక్క వివరాలు పబ్లిక్ డోమెన్ లో పొందుపరచడం జరుగుతుంది.. కవులు, కళాకారులు గ్రామాల్లో ఉన్న రైతులు ప్రతి ఒక్కరి సూచనల మేరకు మంచిని తీసుకొని మంచి రెవెన్యూ చట్టాన్ని తయారు చేయబోతున్నామన్నారు. రైతాంగం ఆఫీసుల చుట్టూ చెప్పులు అరిగేలాగా తిరగకుండా ఈ పేదోడి ప్రభుత్వం రైతన్నలకి మంచి చట్టాన్ని ప్రవేశ పెడుతుందని అన్నారు.

## స్టేషన్ ఘన్‌పూర్ రైల్వే స్టేషన్‌లో గంజాయి స్వాధీనం

**వరంగల్,ఆగస్టు3(పీపుల్స్ మోటివేషన్) :**

స్టేషన్ ఘన్‌పూర్ రైల్వే స్టేషన్ లో పోలీసులు ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని, గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. అదే సమయంలో మహారాష్ట్రకు చెందిన మనోహర్ భాగ్వాన్ అనే వ్యక్తి గోల్కొండ రైలు దిగి పోలీసులను చూసి రైల్వే స్టేషన్ నుంచి పారిపోయేందుకు యత్నించాడు. గమనించిన పోలీసులు ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా.. గంజాయి తరలిస్తున్నట్లు తేలింది. నిందితుడి వద్ద నుంచి సుమారు ఒక రూ. 1.77లక్షల విలువ చేసే 7 కిలోల 100 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించారు. గంజాయి విక్రయించడం, కొనడం సేవించడం చట్టరీత్యా నేరమని, గంజాయిని ఎవరైనా సరఫరా చేస్తే సమాచారం ఇవ్వాలని ప్రజలను మీడియా సమావేశంలో జనగామ వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ కోరారు.

ఆదివారం । ఆగస్టు । 4 । 2024

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation



# కష్టాలను నవ్వుతూ ఎదుర్కోవాలి

## నవీన్ పోలిశెట్టి తాజా వీడియో విడుదల



జాతిరత్నాలు ఫేమ్ హీరో నవీన్ పొలిశెట్టికి ఇటీవలే అమెరికాలో యాక్సిడెంట్ జరిగిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో ఆయన చేతికి,కాలికి ఫ్రాక్చర్ అయింది. తనకు జరిగిన ప్రమాదంపై, తాను ఉన్న పరిస్థితిపై తన ఫ్యాన్స్ కోసం ఇటీవలే సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టాడు. ఈ నేపథ్యంలో జరిగిన ప్రమాదం నుంచి..కోలుకునే పక్రియ కాస్త నెమ్మదిగా సాగుతోందని నవీన్ పోలిశెట్టి వెల్లడించారు. తాజాగా నవీన్ పొలిశెట్టి అభిమానుల కోసం చేతికి కట్టుతో ఉన్న కొత్త వీడియోను షేర్ చేశాడు. 'లైఫ్ ఒక జిందగీ అయిపోయింది.. త్వరలో కలుద్దాం జానే జిగర్స్' అంటూ క్యాప్షన్ తో ప్రస్తుత హెల్త్ అప్‌డేట్ ఇచ్చారు. 'సింగిల్ హ్యాండ్ గణేశ్' అంటూ వెంకటేశ్ చెప్పిన డైలాగు..'చెయ్యి చూశావా ఎంత రఫ్‌గా ఉందో' అని చిరంజీవి చెప్పిన డైలాగులను టీవీలో పెట్టుకొని తనను తానే ట్రోల్ చేసుకుంటూ నవ్వులు పూయించారు. అలాగే మరికొన్ని మీమ్స్ తో ఫ్యాన్స్ ను నవ్వించే ప్రయత్నం చేస్తూనే ప్రస్తుతం తాను పడే కష్టాన్ని చూపెట్టాడు. ఇక చివర్లో 'జీవితంలో వచ్చిన కష్టాలను నవ్వుతూ ఎదుర్కోవాలి. 'హాస్యమే మనకు ధైర్యాన్నిస్తుంది. మీ అందరినీ నవ్వించడం నాకెంతో ఇష్టం. పూర్తిగా కోలుకున్న తర్వాత బిగ్ స్క్రీన్‌పై మీ అందరినీ కలుస్తాను' అని వీడియోలో రాసుకొచ్చారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. ఇటీవలే మిస్ శెట్టి మిస్టర్ పిలిశెట్టి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన నవీన్ డీసెంట్ హిట్ అందుకున్నాడు. ఈ సినిమా తరువాత అనగనగా ఒకరాజు అనే సినిమా చేస్తున్నారు నవీన్. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాలో లేటెస్ట్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్ గా నటిస్తున్నారు. ఈ సినిమా కాకుండా మరో రెండు క్రేజీ సినిమాలను కూడా లైన్లో పెట్టాడు నవీన్ పోలిశెట్టి.




# సోషల్ మీడియా ట్రోల్స్ పట్టించుకోను

మనసులో మాట చెప్పిన బ్యూటీ జాన్వీ

తనపై ప్రముఖ సోషల్ మీడియా వెబ్‌సైట్ రెడిట్‌లో వచ్చే ట్రోల్స్ గురించి తన సోదరి చెప్పేవరకు తెలియదని బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ అన్నారు. తాజా చిత్రం 'ఉలఝ్' ప్రమోషన్‌లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో వీటిపై స్పందించారు. 'నాకు సోషల్ మీడియా అంటే భయం. దానికి దూరంగా ఉంటాను. 'రెడిట్‌లో చాలా మంది నిన్ను ట్రోల్ చేస్తున్నారు అక్క' అని ఖుషీ చెప్పే వరకు నాకు తెలియదు. వాటిని చూశాక ఎలా స్పందించాలో అర్థంకాలేదు. అందులో దారుణమైన ట్రోల్స్ కూడా ఉన్నాయి. వాటిని నేను పట్టించుకోను' అని చెప్పారు.గతంలోనూ జాన్వీ ఆన్‌లైన్ వేదికగా స్టార్ కిడ్స్ ఎదుర్కొంటున్న విమర్శలపై పలుసార్లు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'సామాజిక మాధ్యమాల్లో వచ్చే విమర్శలను సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదు. ఎందుకంటే, సోషల్‌మీడియా కల్చర్ అది. నువ్వు పబ్లిక్ ఫిగర్ అయినా, కాకపోయినా ఇలాంటివి నిరంతరం జరుగుతూనే ఉంటాయి. ఆ కామెంట్స్‌కు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం లేదు. ఒక విషయంలో ఈరోజు పొగిడిన వాళ్లే.. రేపు తిడతారు. మనకు తెలియని వాళ్లు ఏదో అన్నారని ఇంట్లో కూర్చొని ఏడవడం ఎందుకు' అని అన్నారు. ప్రస్తుతం ఈ బ్యూటీ 'ఉలఝ్' ప్రమోషన్‌లో బిజీగా ఉన్నారు. జాతీయ అవార్డు గ్రహీత సుధాంశు సరియా తెరకెక్కించారు. జాన్వీ ఇందులో ఇండియన్ ఫారిన్ సర్వీస్ అధికారిణిగా కనిపించనుంది. ఈ పొలిటికల్ థ్రిల్లర్‌లో గుల్షన్ దేవయ్య, రాజేశ్ థైలాంగ్ ముఖ్య పాత్రలు పోషించారు.

## మా రెమ్యూనరేషన్ కాదు..

# హీరోలను అడగండి



బాలీవుడ్ అగ్ర నటులు అజయ్ దేవగణ్, టబు ప్రధాన పాత్రల్లో నటించిన ప్రేమకథా చిత్రం 'ఔర్ మే కహా దమ్ థా'. ఈ సినిమాకు నీరజ్ పాండే దర్శకత్వం వహించగా.. శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే రీసెంట్‌గా ఈ సినిమా ప్రమోషన్‌లో పాల్గోన్న టబు పారితోషికం వ్యత్యాసాలపై గట్టిగా స్పందించింది. ఈ ప్రమోషన్స్‌లో భాగంగా ఒక రిపోర్టర్ ఈ సినిమాకు మీ రెమ్యూనరేషన్ ఎంత అని అడుగుతాడు. దీనిపై స్పందించిన టబు ప్రతిసారి ఈ ప్రశ్నను హీరోయినులను మాత్రామే ఎందుకు అడుగుతారు. నిర్మాతలను అడగవచ్చు కదా! అలాగే మీకు మాత్రమే ఎందుకు ఎక్కువ రెమ్యూనరేషన్ ఇస్తున్నారు అంటూ హీరోలను కూడా అడగవచ్చు కదా? ఇలా మీరు అడిగితే ఇలాంటి విషయంలో ఎన్నో మార్పులు వస్తాయి అని టబు తెలిపారు. రీసెంట్‌గా బాలీవుడ్‌లో క్రూ అనే సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకుంది ఈ భామ. కరీనా కపూర్, టబు, కృతి సనన్ ప్రధాన పాత్రల్లో వచ్చిన ఈ చిత్రం రూ.100 కోట్ల వసుళ్లను రాబట్టింది. మరోవైపు ఇప్పటికే అజయ్‌తో కలిసి టబు హిందీ 'దృశ్యం'తో పాటు దే దే ప్యార్ దే సినిమాలో నటించారు. ఇక 'ఔర్ మే కహా దమ్ థా' చిత్రంలో వీరి కాంబో రిపీట్ అవుతుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. చిన్న వయసు నుంచే ఇష్టాన్ని పెంచుకున్న కృష్ణ(అజయ్), వసుధ (టబు)లు ఒకరంటే ఒకరికి ప్రాణం ఉండి ఎందుకు విడిపోయారు మళ్లీ తిరిగి కలిశారా? లేదా? విడిపోయిన తర్వాత వారి జీవితాల్లో వచ్చిన మార్పులు ఏమిటి? అనే ఆసక్తికర అంశాలతో ఈ చిత్రం తెరకెక్కింది.

# రాజమౌళి..లెజెండ్ డైరెక్టర్


## ప్రముఖుల అభినందనలు




రాజమౌళి వ్యక్తిగత, సినీ కెరీర్‌పై ఇటీవల దిగ్గజ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ 'మోడ్రన్ మాస్టర్స్'టైటిల్‌తో ఓ డాక్యుమెంటరీ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. రాఘవ్ ఖన్నా దీనిని రూపొందించారు. ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. ఇందులో రాజమౌళి వ్యక్తిగత జీవితాన్ని, సినిమాల రూపకల్పన వెనుక జరిగిన మేకింగ్ విషయాలను చూపించారు. రాజమౌళితోపాటు వారి ఫ్యామిలీ మెంబర్స్, హీరోలైన ప్రభాస్, ఎన్టీఆర్, రామ్ చరణ్, రానాలతో జక్కన్నతో వర్క్ ఎక్స్ పీరియన్స్‌ను చూపించారు. 'మగధీర' గురించి రామ్ చరణ్, తన స్టూడెంట్ నెం.1, సింహాద్రి గురించి ఎన్టీఆర్ ఆసక్తికరమైన సంగతులు చెప్పకొచ్చారు. సినిమాల పరంగా రాజమౌళి ఫ్యామిలీ బ్యాగ్రౌండ్.. దర్శకుడిగా అతని కెరీర్ ఎలా ప్రారంభమైందనేది మొదలు సినిమాలకు ఏ ఫిల్మ్ బై ఎస్. ఎస్. రాజమౌళి అనే ట్యాగ్‌లైన్ పెట్టే స్థాయి వరకు ఎలా ఎదిగారనే విషయాలను రాజమౌళి చెప్పకొచ్చారు. అలానే రాజమౌళి తనను ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చిన 'బాహుబలి' సినిమా, అందులోని పాత్రల గురించి మాట్లాడారు. ఈ సినిమా రిలీజ్ రోజు ఎ÷-లాప్ టాక్ రావడం, కట్టప్ప క్యారెక్టర్‌ను తక్కువగా చూపించడం వంటి విషయాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అన్నింటిని మించి 'సింహాద్రి' సినిమా చూసి చిరంజీవి రాజమౌళి దర్శకత్వ ప్రతిభకు థ్రిల్ అయ్యారని రామ్ చరణ్ చెప్పటం హాట్ టాపిక్ అయింది. అలాగే రాజమౌళితో వర్క్ చూశాక ఆయన సినిమాలో చేసేందుకు ఎంత పెద్ద హాలీవుడ్ నటుడైనా కాదనలేరని.. అంత గౌరవం రాజమౌళి పొందారని జేమ్స్ కెమోరూన్ కామెంట్స్ చేశారు. జో రుస్సో మాట్లాడుతూ 'ఆర్ఆర్ఆర్' సినిమాను చూసి సినీ ప్రపంచం విస్తుపోయిందని, దర్శకుడిగా రాజమౌళి పొటెన్షియల్ ప్రపంచవ్యాప్తంగా తెలిసిందన్నారు. హాలీవుడ్ నిర్మాతలు రాజమౌళితో సినిమాలు చేసేందుకు ముందుకొచ్చారాని, కానీ రాజమౌళి హాలీవుడ్‌కు వస్తారా? లేక ఇలానే తన వర్క్‌ను కంటిన్యూ చేస్తారా అనేది ఆయన ఇష్టమని రూసో అన్నారు.

# సూర్య కంగువతో పోటీపడలేరు: నిర్మాత

శివ దర్శకత్వంలో సూర్య ప్రధాన పాత్రలో తెరకెక్కుతోన్న చిత్రం 'కంగువా' రెండు భాగాలుగా ఇది రానుంది. ఫాంటసీ యాక్షన్ ఫిల్మ్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా కోసం సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ చిత్ర నిర్మాత ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. సినిమాపై అంచనాలను పెంచారు.అక్టోబర్ 10న ఈ చిత్రం విడుదల కానున్న విషయం తెలిసిందే. ఇదే తేదీన మరికొన్ని చిత్రాలు ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. ఈ పోటీపై నిర్మాత కేఈ జ్ఞానవేల్ మాట్లాడుతూ.. 'కంగువ' కంటెంట్ గురించి తెలియదు కాబట్టి.. దీని మొదటి భాగం వచ్చే తేదీకి మరికొన్ని సినిమాలు విడుదలయ్యే అవకాశం ఉంది. కానీ, 'కంగువ2'తో మాత్రం ఎవ్వరూ పోటీకి రాలేరు. ఈ విషయాన్ని నమ్మకంతో చెబుతున్నాను. సినిమా కంటెంట్ అంత బలమైనది' అని చెప్పారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. గతంలోనూ నిర్మాత సినిమా ఫలితంపై ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. రూ.1000 కోట్లు సాధించడమే లక్ష్యమన్నారు. సీక్వెల్‌కు కథ సిద్ధంగా ఉందన్నారు. పార్ట్ 1 విజయం ఆధారంగా సీక్వెల్ ప్లాన్ చేయనున్నట్లు తెలిపారు. ఈ సినిమా సూర్యని మరో స్థాయికి తీసుకెళ్తుందని నమ్ముతున్నట్లు చెప్పారు. యాక్షన్‌తోపాటు ఎమోషన్స్‌కు ఇందులో అధిక ప్రాధాన్యం ఉందన్నారు.




Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com